R.N.I.NO : APTEL16159

# జనసూర్య

janasurya. com

సంపుటి : 2 | సంచిక : 147 | అనంతపురము | సంపాదకులు : ఓగేటి భాస్కర | శనివారం 16 సెప్టెంబర్ 2023 | పేజీలు -10 | వెల : 5

# 75+75+25= 175

- తెదేపా+జనసేన+బిజెపి = అధికారం
- హస్తిన చుట్టూ ఏపీ రాజకీయాలు
- వై నాట్ 175 కు దీటుగా పావులు కదుపుతున్న హస్తిన నేతలు.
- ముఖ్యమంత్రి అభ్యర్థిగా పవన్?

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాజకీయాలు రోజురోజుకు వేడెక్కుతున్నాయి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జైలుకు వెళ్లిన తర్వాత ఆంధ్ర రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులు చోటు చేసు కొన్నాయి రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడ చూసినా రాజకీయ చర్చ లే కొనసాగుతున్నాయి ఈ నేపథ్యంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీతో కలిసి పోటీ చేస్తామని ప్రకటించడంతో తెలుగుదేశం జనసేన పార్టీ నాయకులు కార్యకర్తల్లో నూతన ఉత్సాహం ఉప్పొంగుతుంది

-3లో

## చంద్రబాబుకు జరిగిన అన్యాయం గురించి చెప్పేందుకే ఢిల్లీ వచ్చా

- జాతీయ మీడియాతో నారా లోకేశ్
- స్కిల్ డెవలప్ మెంట్ కేసులో చంద్రబాబు అరెస్ట్
- 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్ విధించిన ఏసీబీ కోర్టు
- రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్న టీడీపీ అధినేత
- నిన్న సాయంత్రం ఢిల్లీ చేరుకున్న లోకేశ్
- నీతిపరులను అవినీతిపరులు జైలుకు పంపుతున్నారని ఆవేదన

**ఢిల్లీ**

టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడ్ని స్కిల్ డెవలప్ మెంట్ కేసులో ఏపీ సీఐడీ అరెస్ట్ చేసిన నేపథ్యంలో, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ఢిల్లీ వచ్చారు. దేశ రాజధానిలో ఆయన ఈ సాయంత్రం జాతీయ మీడియాతో ప్రత్యేకంగా మాట్లాడారు. చంద్రబాబుకు జరిగిన అన్యాయం గురించి చెప్పేందుకే తాను ఢిల్లీ వచ్చానని స్పష్టం చేశారు. చంద్రబాబు పట్ల ఎలా వ్యవహరించారో దేశ ప్రజలకు వివరిస్తానని తెలిపారు. నీతిపరులను అవినీతిపరులు జైలుకు పంపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అపరిమిత అధికారం అవినీతికి దారితీస్తుందని అన్నారు. స్కిల్ డెవలప్ మెంట్ అంశంలో ఆరోపణలు అయితే చేశారు కానీ, అవినీతి జరిగిందని నిరూపించలేకపోయారని లోకేశ్ వెల్లడించారు. చంద్రబాబుకు డబ్బు -మిగతా3లో



## వెనుకబడిన ప్రాంతాల్లోనూ మెడికల్ కాలేజీలు

- ప్రజలకు మంచి వైద్యం అందించండి
- మీరంతా అత్యున్నత స్థాయికి చేరుకోవాలి
- ఐదు మెడికల్ కాలేజీలు ఒకేసారి ప్రారంభించిన సీఎం
- స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి రాష్ట్రంలో 11 మెడికల్ కాలేజీలే
- మన ప్రభుత్వం వచ్చాక అదనంగా 17 కాలేజీలకు శ్రీకారం
- ఈ ఏడాది 5 కాలేజీల ద్వారా అందుబాటులోకి 705 సీట్లు
- మెడికల్ కాలేజీల ప్రారంభోత్స వంలో సీఎం జగన్



**విజయనగరం:**

ఆంధ్రప్రదేశ్‌లో ఒకేసారి ఐదు మెడికల్ కాలేజీలను ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించారు. శుక్రవారం విజయనగరం గాజులరేగలో 70 ఎకరాల సువిశాల స్థలంలో ఏర్పాటు చేసిన మెడికల్ కాలేజీ ప్రారంభించి.. ఆ ప్రాంగణం నుంచి వర్చువల్‌గా మిగతా నాలుగు మెడికల్ కాలేజీలను ప్రారం భించారాయన. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. "దేవుడి దయతో మంచి కార్యక్రమం చేస్తున్నాం. ఐదు మెడికల్ కాలేజీలు ప్రారంభిస్తుండడం సంతోషంగా ఉంది. రానున్న రోజుల్లో మీరంతా గొప్ప డాక్టర్లు కావాలి. -మిగతా3లో

## ఏర్పాట్లు పక్కాగా ఉండాలి

**అమరావతి**

అసెంబ్లీ సమావేశాల ఏర్పాట్లపై మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ సమీక్ష నిర్వహించారు. సమావేశాల నిర్వహణకు సంబంధించిన అంశాలు, భద్రత, వసతుల ఏర్పాట్లపై 'విప్'లతో చర్చించారు. ఈ నెల 21వ తేదీ నుంచి శాసనసభ, శాసన మండలి సమావేశాలు ప్రారంభం కానున్నాయి. అసెంబ్లీలోని తన కార్యాలయంలో సమీక్ష నిర్వహించిన అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్.. -మిగతా3లో



# డేంజర్ జోన్‌లో భారత్, తీవ్రమైన కరువు దేశంగా



భూతాపం కారణంగా తీవ్రమైన కరువును ఎదుర్కోవాల్సిన దేశాలలో భారత్ కూడా ఉంది.రాబోయే 30 ఏళ్ళల్లో ఈ తీక్షత మరింతగా పెరుగుతూ ఉంటుందని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు.భారతదేశంలోని 50 శాతం మందిపై కరువు బరువు పడే సూచనలు కనిపిస్తున్నాయి.భూతాపం 3డిగ్రీల సెల్సియస్ పెరిగితే చాలు భారీ మూల్యాన్ని చెల్లించుకోవాల్సి వస్తుందని నివేదికలు చెబుతున్నాయి.

1.5 డిగ్రీల సెల్సియస్ పెరిగినా పరిణామాలు తీవ్రంగానే ఉండనున్నాయి.ముఖ్యంగా వ్యవసాయభూమి దాదాపు సగానికి పైగా కరువుక్షేత్రంగా మారిపోతుందని పరిశోధకులు చెబుతుంటే ఒళ్ళు గగుర్పొడుస్తోంది. ప్యారిస్ ఒప్పందంలో చెప్పినట్లుగా ఉష్ణోగ్రతలను పారిశ్రామిక యుగం నాటికి తీసుకురాగలిగితే చాలా వరకూ ముప్పును తప్పించుకో గలుగుతాం. ఆచరణలో అది జరిగేపనేనా? అన్నది పెద్దప్రశ్న. భూమి వేడిక్కిపోతోందిరా! బాబూ అంటూ శాస్త్రవేత్తలు నెత్తినోరు మొత్తుకుంటూనే ఉన్నారు. పర్యావరణ పరిరక్షణకై ఎప్పటి నుంచో ఎన్నో ఉద్యమాలు జరుగుతున్నాయి. అంతర్జాతీయ వేదికలపై దేశాధినేతలు కలుసుకున్నప్పుడల్లా చర్చించే అంశాల్లో ఇదొకటి.ఉపన్యాసాలు, ఒప్పందాలు, నినాదాలు తప్ప అంతటా ఆచరణ శూన్యం.

భూమి వేడిక్కిపోతున్న ప్రభావంతో శీతోష్ణస్థితుల్లో తీవ్రమైన మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ఈ ఉష్ణోగ్రతలను కొలవడం ద్వారా దుష్ప్రభావాలను ఎప్పటికప్పుడు అంచనా వేస్తున్నారు. ఆ వివరాలను సంబంధిత విభాగాలు ప్రపంచానికి తెలియజేస్తూనే ఉన్నాయి.వాతావరణంలో మార్పులు చేర్పులు అన్నది అనాదిగా జరిగే పరిణామం. శీతోష్ణస్థితుల ప్రభావం ప్రపంచంపై, మానవుల మనుగడపై ఎంతో శక్తివంతంగా పనిచేస్తూ ఉంటుంది. ముఖ్యంగా, 20వ శతాబ్దం మధ్యకాలం నుంచీ ఉష్ణోగ్రతల్లో పెరుగుదల అసాధారణ స్థితికి చేరిపోయింది.ఈ ప్రభావంతో రుతువుల ప్రయాణం కూడా గతితప్పింది. అకాల వర్షాలు, ప్రకృతి భీభత్సాలు, కరువుకాటకాలు, వింత వింత జబ్బులు అన్నింటికీ భూమి వేడెక్కిపోవడమే ప్రధాన కారణం.

పారిశ్రామికం వెర్రితలలు వేసి,ఆర్థిక స్వార్థం ప్రబలి, హరిత చైతన్యం అడుగంటడం వల్ల అనర్థాలు జరుగుతున్నాయి. ఆరోగ్యకరమైన అభివృద్ధికి అవరోధాలు పెరుగుతున్నాయి. కార్బన్ డై ఆక్సైడ్, మీథేన్, నైట్రస్ ఆక్సైడ్ వంటి గ్రీన్ హౌస్ వాయువుల ఉద్గారమే కొంప ముంచుతోంది. భూమి వేడెక్కిపోవడం వల్ల ఏర్పడుతున్న పరిణామాలు విస్తృతంగా ఉంటాయి.సముద్ర మట్టాలు పెరిగిపోవడం, మహా సముద్రాల ఆమ్లీకరణం,అడవులు మండిపోవడం, అనేక జాతులు అంతరించిపోవడం, పంటల దిగుబడి తగ్గిపోవడం, ఆహారకొరత చుట్టుముట్టడం మొదలైన ఎన్నో దుష్పరిణామాలు సంభవిస్తున్నాయి. సముద్ర తీర ప్రాంత వాసులు ఖాళీ చేసి వేరే ప్రాంతాలకు కూడా తరలిపోవాల్సి వస్తుంది.భూతాపాన్ని అడ్డుకోవడం అందరి సమిష్టి బాధ్యత. ప్రభుత్వాలు, పారిశ్రామిక వర్గాలు, ప్రజలు అందరూ కలిసి రంగంలోకి దిగాలి. ఒక్కమాటలో చెప్పాలంటే ఈ దుస్థితికి కారణం మనిషి.

మనిషిలోని స్వార్థ చింతన, బాధ్యతా రాహిత్యం, రేపటి పట్ల ఏ మాత్రం స్పృహ లేకపోవడం ఈ దుస్థితికి చేర్చాయి. ఐక్య రాజ్య సమితి ఇటీవల నిర్వహించిన సమావేశంలోనూ ఈ అంశం బలంగా చర్చకు వచ్చింది. ఉద్గారాలను పెద్దఎత్తున తగ్గించాలి.భూతాపాన్ని 2 డిగ్రీల సెల్సియస్ కన్నా తక్కువకు పరిమితం చేయాలని 2016లో పారిస్ లో ఒప్పందం జరిగింది. ఈ ఆరేడేళ్లలో అది తగ్గకపోగా మరింత పెరిగింది.భూమిని, వనరులను వాడుకొనే విధానంలో పెను అనారోగ్యకరమైన విధానాలు వచ్చాయి. నివాసయోగ్య భూమి -అటవీ భూమి మధ్య ఉన్న నిష్పత్తులు మారిపోయాయి. వ్యవసాయభూమిని వాడుకోవడంలోనూ మార్పులు వచ్చాయి. వ్యవసాయం కంటే మిగిలిన వాటికి ఆ భూమిని వాడే సంస్కృతి పెరిగిపోయింది. పర్యవసానంగా అటవీ భూమి, వ్యవసాయ భూమి తగ్గిపోయింది. కొన్ని రసాయనాల సమ్మేళనం మేఘాలను కూడా ప్రభావితం చేస్తున్నాయి. భూమికి చేరే సూర్యకాంతి పరిమాణంలో కూడా తగ్గుదల మొదలైంది. దీనిని 'గ్లోబల్ డిమ్మింగ్ ' అంటారు. భూమికి సూర్యుడే ప్రధానమైన శక్తి.ఆ వనరులు తగ్గిపోవడం అత్యంత ప్రమాదకరం.ఇప్పటికైనా మేలుకోవాలి. గ్రీన్ వాయివులను తగ్గించుకోవాలి. సౌరశక్తి, పవన శక్తిని ఎక్కువగా సద్వినియోగం చేసుకోవాలి. కార్బన్ వాడకాన్ని తగ్గించడం ఎంత ముఖ్యమో,అడవులను పెంచడం అంతకంటే ముఖ్యం. పబ్లిక్ రవాణా విధానంలో చాలా మార్పులు రావాలి.కార్లు మొదలైన వాహనాల వాడకం తగ్గించి, నడక, సైకిళ్ల వాడకం పెంచమని నిపుణులు సూచిస్తున్నారు.భూతాపం వల్ల 2030 నాటికి మరో 12 కోట్ల మందికి పైగా ప్రజలు పేదరికంలోకి వెళ్ళనున్నారని నివేదికలు చెబుతున్నాయి.వాతావరణాన్ని మనకు అనుకూలంగా మలుచుకోవడంలో ఆరోగ్యకరమైన విధానాలను పాటిస్తే ఉధృతి తీవ్రత తగ్గుముఖం పడుతుంది. ప్రకృతిని గౌరవిస్తే, అది మనల్ని కాపాడుతుంది.

## పాలతో అనారోగ్యం.. తాగే వారు తప్పకుండా తెలుసుకోవాల్సిన విషయం

ఎన్నో పోషక విలువలు కలిగిన పాలను (మిల్క్) మనలో చాలా మంది రోజువారీగా తాగుతూ ఉంటారు. ప్రపంచవ్యాప్తంగా పాల వినియోగం పెద్ద మొత్తంలోనే జరుగుతోంది. ఇప్పుడే కాదు, పూర్వీకుల నుంచి పాలను సేవించడం ఆచరణలో ఉన్నదే. పాలలో క్యాల్షియం, విటమిన్ డీ, ప్రొటీన్ తదితర పోషకాలు ఉంటాయి. ఎముకల బలోపేతానికి, బలమైన రోగ నిరోధకతకు పాలలోని పోషకాలు అవసరమే. కానీ, పరిమితి మించి తాగితే ఆరోగ్యంపై దుష్ప్రభావం కూడా పడుతుంది. పాలను మోతాదుకు మించి తాగితే జీర్ణవ్యవస్థపై ఒత్తిడి పడుతుంది. ఎందుకంటే పాలలో లాక్టోజ్ ఉంటుంది. ఇది సహజ షుగర్. దీన్ని అరిగించుకోవడానికి లాక్టేస్ అనే ఎంజైమ్ కావాలి. వృద్ధులకు లాక్టోజ్ పడదు. పరిమితికి మించి పాలను తాగడం వల్ల కడుపుబ్బరం, గ్యాస్, డయేరియా, కడుపులో తిమ్మిర్లు కనిపిస్తాయి. మొత్తం మీద అరుగుదల భారంగా మారుతుంది. పాలలో ప్రొటీన్ తో పాటు ఫ్యాట్ కూడా ఉంటుంది. ముఖ్యంగా హెూల్ మిల్క్ లో ఫ్యాట్ మరీ ఎక్కువ. అందుకని ఎక్కువ మోతాదులో పాలు తాగిన వారు బరువు పెరుగుతారు. ఆహారంలో పోషకాల సమతుల్యత కూడా దెబ్బతింటుంది. ఉదాహరణకు పాలను అధికంగా తాగడం వల్ల శరీరానికి కావాల్సిన మోతాదు కంటే ఎక్కువ క్యాల్షియం, విటమిన్ డీ చేరతాయి. దీంతో కిడ్నీలో రాళ్లు కనిపిస్తాయి. పాలను ఎక్కువగా తాగే వారిలో మొటిమలు కనిపిస్తాయని పలు అధ్యయనాలు పేర్కొన్నాయి.

## మాదాపూర్ డ్రగ్స్ కేసు..
# నవదీప్ అరెస్ట్‌పై కీలక ఆదేశాలు!






డ్రగ్స్ కేసులో టాలీవుడ్ హీరో నవదీప్‌కు హైకోర్టులో ఊరట లభించింది. ఈ కేసులో అతనికి సంబంధమున్నట్లు హైదరా బాద్ సీపీ వెల్లడించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో నవదీప్ హైకోర్ట్‌ను ఆశ్రయించారు. అతని పిటిషన్‌పై విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం.. ఈ కేసులో నవదీప్‌ను అరెస్ట్ చేయవద్దని పోలీసులను ఆదేశించింది.

అసలేం జరిగిందంటే..

మాదాపూర్‌లోని విఠల్‌నగర్‌లో ఉన్న ఫ్రెష్ లివింగ్ అపార్ట్‌మెంట్‌లో దొరికిన తీగను లాగుతుంటే టాలీవుడ్ డ్రగ్ డొంక కదులుతోంది. ఈ కేసులో పోలీసుల దర్యాప్తు వేగవంతం చేశారు. ఫిల్మ్ ఫైనాన్షియర్ కె.వెంకటరమణారెడ్డితో పాటు 'డియర్ మేఘ' చిత్ర దర్శకుడు అనుగు సుశాంత్ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. వీరి నుంచి రూ.10 లక్షల విలువైన డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో టాలీవుడ్‌కు చెందిన హీరో నవదీప్‌తో పాటు నిర్మాత సుశాంత్ రెడ్డి కూడా ఉన్నట్లు నగర పోలీసు కమీషనర్ సీవీ ఆనంద్ వెల్లడించారు. నవదీప్ ప్రస్తుతం పరారీలో ఉన్నాడని, త్వరలోనే అతన్ని పట్టుకుంటామని చెప్పారు. అయితే దీనిపై వెంటనే హీరో నవదీప్ కూడా స్పందించాడు. అసలు ఆ డ్రగ్స్ కేసుతో తనకు సంబంధమే లేదన్నాడు.

**తాను ఎక్కడికి పారిపోలేదు**

తాను ఎక్కడికి పారిపోలేదని, హైదరాబాద్‌లోనే ఉన్నానన్నారు. తన కొత్త సినిమాకి సంబంధించిన సాంగ్ లాంచింగ్ ఈవెంట్లో బీజీగా ఉన్నాయనని ఓ మీడియా ప్రతినిధికి ఆయన చెప్పారు. అలాగే ట్విటర్(ఎక్స్) ద్వారా కూడా ఆయన ఈ కేసుపై స్పందించాడు. అది నేను కాదు జెంటిల్మెన్, నేను ఇక్కడే ఉన్నాను ముందు క్లారిటీ తెచ్చుకోండి థాంక్స్ అని ట్వీట్ చేశాడు.

**నవదీప్ స్నేహితుడు అరెస్ట్**

అయితే ఈ కేసులో నవదీప్ స్నేహితుడు రాంచందర్‌ని నార్కోటిక్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఆయన ఇచ్చిన సమాచారం ప్రకారమే నవదీప్‌ను డ్రగ్స్ కన్స్యూమర్ గా తేల్చారు. ఈ విషయాన్ని సీసీ ఆనంద్ మీడియా ముఖంగా తెలియజేశారు. గతంలోనూ టాలీవుడ్ డ్రగ్స్ కేసు విషయంలో నవదీప్ పేరు మారుమోగింది.అప్పట్లో ఎక్సైజ్, ఈడీ విచారణకు కూడా ఆయన హాజరయ్యారు.

## అనంతనాగ్ లో మూడు రోజులుగా కొనసాగుతున్న ఎన్ కౌంటర్..
# మరో జవాను దుర్మరణం

**డ్రోన్లు, అత్యాధునిక ఆయుధాలతో ఆపరేషన్ ఉధృతం**

**గాయాలతో ప్రాణాలు విడిచిన మరో జవాన్**

**ఈ ఆపరేషన్ లో ఇప్పటికే మొత్తం నలుగురు జవాన్ల మృతి**



జమ్మూ కశ్మీర్లో ఇద్దరు ఆర్మీ, ఓ పోలీసు అధికారిని పొట్టనబెట్టుకున్న ఉగ్రవాదుల కోసం వేట కొనసాగుతూనే ఉంది. అనంతనాగ్ జిల్లాలో మంగళవారం రాత్రి మొదలైన జాయింట్ ఆపరేషన్ ఇప్పటికీ తెరిపిన పడలేదు. ఈ ఎన్ కౌంటర్ లో తొలుత ముగ్గురు అధికారులు ప్రాణాలు కోల్పోగా.. మరో ఇద్దరు జవాన్లు గాయపడ్డారు. ఒకరు కనిపించకుండా పోయారు. గాయాలతో ఒక జవాను శుక్రవారం మరణించాడు. కోకెర్ నాగ్ అనే దట్టమైన అటవీ ప్రాంతంలో ఉగ్రవాదులు ఉన్నట్టు సమాచారం అందుకున్న ఆర్మీ, జమ్మూ కశ్మీర్ పోలీసులు సంయుక్త ఆపరేషన్ చేపట్టారు. ఆర్మీ కల్నల్ సింగ్, మేజర్ ధ్యాంచెక్ తోపాటు జమ్మూ కశ్మీర్ పోలీస్ శాఖకు చెందిన డీఎస్పీ అధికారి హిమయూన్ భట్ ఉగ్రవాదుల కాల్పులతో తొలుత మరణించారు. దీంతో అప్పటి నుంచి జాయింట్ ఆపరేషన్ ఉధృతంగా కొనసాగుతూనే ఉంది. అత్యాధునిక ఆయుధాలను వినియోగిస్తున్నారు. డ్రోన్లతో బాంబులను విడుస్తున్నారు. దట్టమైన అడవిలో నక్కిన ఉగ్రవాదులను ఏరివేసే లక్ష్యంతో ఆపరేషన్ నిర్వహిస్తున్నారు. శుక్రవారం భద్రతా బలగాలు తమ దాడిని మరింత తీవ్రతరం చేశాయి. అక్కడి చుట్టుపక్కల ప్రాంతాలు బాంబుల మోతతో దద్దరిల్లిపోతున్నాయి. మరోవైపు మరణించిన కల్నల్ మన్ ప్రీత్ సింగ్, మేజర్ ఆశిష్ ధ్యాంచెక్ మృతదేహాలను శుక్రవారం ఉదయం పానిపట్ కు తరలించారు. డీఎస్పీ హుమయూన్ భట్ కు బుద్గాంలో అంత్యక్రియలు నిర్వహించారు. ఉగ్రవాదుల చేతుల్లో నలుగురు జవాన్లు ప్రాణాలు కోల్పోవడంతో పాకిస్థాన్ కు వ్యతిరేకంగా జమ్మూ పట్టణంలో నిరసన ప్రదర్శనలు జరిగాయి.

## ఆడిట్ బ్యూరో ఆఫ్ సర్క్యులేషన్ చైర్మన్‌గా శ్రీనివాసన్ స్వామి



న్యూస్ పేపర్ల సర్క్యులేషన్‌ను ప్రకటించే ఆడిట్ బ్యూరో ఆఫ్ సర్క్యులేషన్, %ABC%కి కొత్త కార్యవర్గం ఎన్నికయింది. 2023-24 ఏడాదికి గాను %ాదీజ% చైర్మన్‌గా శ్రీనివాసన్ %ఖ%.స్వామి ఎన్నికయ్యారు. శ్రీనివాసన్ ఎన్నికకు సంబంధించి ఆడిట్ బ్యూరో ఆఫ్ సర్క్యులేషన్ ఒక అధికారిక ప్రకటన చేసింది. శ్రీనివాసన్ ప్రస్తుతం %=ఖ% స్వామి హన్స గ్రూప్‌కు చైర్మన్‌గా ఉన్నారు. పత్రికా రంగంలో సుదీర్ఘ అనుభవం ఉన్న శ్రీనివాసన్.. వివిధ హెూదాల్లో ఎన్నో సేవలందించారు. గతంలో ఏషియన్ ఫెడరేషన్ ఆఫ్ అడ్వర్టైజింగ్ అసోసియేషన్‌కు చైర్మన్‌గా, అలాగే ఇంటర్నేషనల్ అడ్వర్టైజింగ్ అసోసియేషన్ చైర్మన్‌గా పని చేశారు. మద్రాస్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్‌లోనూ ఆయన సేవలందించారు. అడ్వర్టైజింగ్ ఏజెన్సీస్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా తరపున లైఫ్ టైం అచీవ్‌మెంట్ అవార్డును గతంలో అందుకున్నారు శ్రీనివాసన్.

**2023-24కు గాను ఎన్నికయిన కార్యవర్గం వివరాలు**

డిప్యూటీ చైర్మన్ - రియాద్ మాథ్యూ (చీఫ్ అసోసియేట్ ఎడిటర్, మలయాళ మనోరమా) గౌరవ కార్యదర్శి - మోహిత్ జైన్ (ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, బెన్నెట్ కోలెమన్) ట్రెజరర్ - విక్రమ్ సకుజా(గ్రూప్ సీఈవో, మాడిసన్ కమ్యూనికేషన్స్)

అడ్వర్టైజింగ్ ఏజెన్సీ ప్రతినిధులు

శ్రీనివాసన్ స్వామి, చైర్మన్, విక్రమ్ సకుజా, ట్రెజరర్, ప్రశాంత్ కుమార్, సభ్యులు వైశాలి వర్మ, సభ్యులు

**పబ్లిషర్స్ ప్రతినిధులుగా**

రియాద్ మాథ్యూ, డిప్యూటీ చైర్మన్, ప్రతాప్ జి.పవార్, సకల్ పేపర్స్, శైలేష్ గుప్తా, జాగరన్ ప్రకాషణ్, ప్రవీణ్ సోమేశ్వర్, మోహిత్ జైన్, బెన్నెట్ కోలెమన్, ధ్రుబ ముఖర్జీ, కరణ్ దర్డా, లోక్‌మత్ గిరీష్ అగర్వాల్, ఎన్నికయ్యారు కరుణేష్ బజాజ్, అనిరుద్ధ హల్దార్, శశాంక్ శ్రీవాస్తవ, మారుతీ సుజుకి కార్పోరేట్ ప్రతినిధులుగా ఎన్నికయ్యారు.

## విరాట్ కోహ్లీ, వీరేంద్ర సెహ్వాగ్‌లా ఆడగలను



**ఢిల్లీ:** ప్రతీకార రాజకీయాలు చేయడం తనకు ఇష్టం ఉండదని కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింథియా అన్నారు. కాంగ్రెస్ సీనియర్ నేతలు కమల్‌నాథ్, దిగ్విజయ్ సింగ్‌లపై తనకు ఎలాంటి పగ లేదని చెప్పారు. తాను ఎప్పుడూ ముఖ్యమంత్రి పదవి రేసులో లేనని స్పష్టం చేశారు. మధ్యప్రదేశ్ అభివృద్ధిని ప్రోత్సహించడంలో కీలక పాత్ర పోషించే వ్యక్తినని ఆయన అన్నారు. 2018లో కాంగ్రెస్ ఎన్నికల్లో విజయం సాధించిన అనంతరం కమల్‌నాథ్‌ను సీఎంగా ప్రకటించడం పట్ల తనకు ఎలాంటి అభ్యంతరం లేదని సింథియా చెప్పారు. సీఎం రేసులో తాను ఎప్పుడూ లేనని స్పష్టం చేశారు. పైగా కమల్‌నాథ్ సీఎం అభ్యర్థిగా ప్రకటించడంపై తాను కూడా మద్దతు తెలిపినట్లు గుర్తు చేశారు. కానీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దోపిడీ పాలన జరిగిందని కాంగ్రెస్‌పై మండిపడ్డారు. అన్ని వాగ్దానాలను మరిచిపోయారని కాంగ్రెస్‌ను దుయ్యబట్టారు. 2018లో మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ విజయం సాధించింది. కమల్‌నాథ్‌ను అధిష్ఠానం సీఎంగా నిర్ణయించింది. 2020లో జ్యోతిరాదిత్య సింథియా 20 మంది ఎమ్మెల్యేలతో పార్టీని ఫిరాయించారు. కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వం కూలిపోయింది. బీజేపీ కొత్త ప్రభుత్వాన్ని ఏర్పరిచింది.

**విరాట్ కోహ్లీ, సెహ్వాగ్‌లా ఆడగలను..**

భవిష్యత్‌పైనే తనకు దృష్టి ఉంటుందని సింథియా అన్నారు. విరాట్ కోహ్లీ, సెహ్వాగ్‌లాగా తాను ఆడగలనని అన్నారు. ఒకవేళ తాను అలా ఆడకపోయి ఉంటే.. 2020లో మధ్యప్రదేశ్‌లో ప్రభుత్వం కూలిపోయేది కాదని అన్నారు. కాంగ్రెస్‌లో సీట్ల కేటాయింపులో ఉండే అర్హత సంస్కృతిపై సింథియా మండిపడ్డారు. బీజేపీలో కష్టపడ్డవారికే ఫలితం ఉంటుందని, కాంగ్రెస్‌లో అలా కాదని అన్నారు. మధ్యప్రదేశ్‌లో బీజేపీ మరోసారి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

## మద్యం కుంభకోణంలో మనీష్ సిసోడియాకు నిరాశ



**ఢిల్లీ:** మద్యం కుంభకోణం కేసులో ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియాకు సుప్రీంకోర్టులో నిరాశే ఎదురైంది. సిసోడియా దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను అక్టోబర్ 4కు వాయిదా వేసింది న్యాయస్థానం. జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ ఎస్‌వీఎన్ భట్టీ నేతృత్వంలోని ధర్మాసనం ఈ మేరకు విచారణ చేపట్టింది. అనారోగ్యంతో బాధపడుతున్న తన భార్య సీమాను కలుసుకునేందుకు మానవతా దృక్పథంతో మధ్యంతర బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ సిసోడియా సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తన భార్య ఆరోగ్యం క్షీణిస్తోందని ధర్మాసనానికి విన్నవించుకున్నారు. సిసోడియా తరపున హాజరైన సీనియర్ అడ్వకేట్ అభిషేక్ సంఘ్వీ వాదనలు వినిపించారు. తన తరుపున వాదనలకు రెండు గంటల సమయం ఇవ్వాలని బెంచ్‌ను కోరారు. తమ క్లయింట్ అభ్యర్థనపై తక్షణం ప్రత్యేక శ్రద్ధ చూపించాలని కోరారు.

**ఢిల్లీ మద్యం కుంభకోణం..**

ఢిల్లీ ఎక్సైజ్ పోర్టుఫోలియోను నిర్వహించే క్రమంలో మద్యం కుంభకోణం జరిగిందని సీబీఐ మనీష్ సిసోడియాను అరెస్టు చేసింది. ఢిల్లీ ప్రభుత్వంలో ఆయన ఉపముఖ్యమంత్రి పదవిని కూడా నిర్వర్తించారు. అయితే.. మద్యం కుంభకోణంలో ఫిబ్రవరి 26న సీబీఐ ఆయన్ని అరెస్టు చేసింది. అప్పటి నుంచీ కస్టడీలోనే ఉన్నారు. మనీలాండరింగ్ కేసులో ఈడీ కూడా సిసోడియాపై కేసు నమోదు చేసి అరెస్టు చేసింది. ఫిబ్రవరి 28న ఢిల్లీ ప్రభుత్వంలో తన పదవులకు సిసోడియా రాజీనామా చేశారు.

## చంద్రబాబు అరెస్ట్ పై జూనియర్ ఎన్టీఆర్ ఎందుకు స్పందించలేదో ఆయన్నే అడగండి

**చంద్రబాబు అరెస్ట్ పై ఇంతవరకు స్పందించని జూనియర్ ఎన్టీఆర్**

**ఎందుకు స్పందించలేదో నన్ను అడిగితే ఏం చెపుతానన్న అచ్చెన్న**

**స్పందించాలని ఎవరినీ అడగబోమని స్పష్టీకరణ**



టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్ట్ అయి రోజులు గడుస్తున్నా సినీ నటుడు జూనియర్ ఎన్టీఆర్ ఇంత వరకు స్పందించకపోవడం చర్చనీయాంశంగా మారింది. ఏపీ టీడీపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడికి కూడా మీడియా సమావేశంలో ఇదే ప్రశ్న ఎదురయింది. ఈ ప్రశ్నకు అచ్చెన్నాయుడు సమాధానమిస్తూ... జూనియర్ ఎన్టీఆర్ ఎందుకు స్పందించలేదో ఆయననే అడగాలని చెప్పారు. పోయి ఆయననే అడిగితే సమాధానం చెపుతాడని, తనను అడిగితే తాను ఏం చెపుతానని అన్నారు. స్పందించాలని తాము ఎవరినీ అడగమని చెప్పారు. జనసేనతో పొత్తుపై స్పందిస్తూ... రాబోయే రోజుల్లో జనసేనతో కలిసి కార్యాచరణను రూపొందిస్తామని తెలిపారు. చంద్రబాబు అరెస్ట్ ను జనసేన నేతలు, కార్యకర్తలు ఖండిస్తున్నారని చెప్పారు. టీడీపీ చేపట్టిన దీక్షల్లో జనసేన శ్రేణులు స్వచ్ఛందంగా పాల్గొంటున్నాయని తెలిపారు.

# బీజేపీతో సంసారం చేస్తూనే టీడీపీతో పవన్ కలిశారు

-మొదటి పేజి తరువాయి

భాగస్వామి కాదా? అని నిలదీశారు. పవన్, బాబులు కలిసే ఉన్నారని.. ఇప్పుడు కొత్తగా కలవడం ఏంటని ఎద్దేవా చేశారు. చంద్రబాబు చేసిన అవినీతి ప్రజలందరికీ తెలుసు అని.. చేసిన పాపాలు పండి బాబు జైలుపాలయ్యారని దుయ్యబట్టారు. వైఎస్ జగన్‌తో యుద్ధమంటే 5 కోట్ల మంది ప్రజలతో యుద్ధం చేయడమేనని అన్నారు. కోటిమంది డ్వాక్రా అక్కచెల్లెళ్ళపై, 66 లక్షల మంది అవ్వాతాతలు, వితంతువులు, వికలాంగుల మీద యుద్ధం చేయటమేనని పేర్కొన్నారు. సీఎం జగన్ పాలనలో అన్ని వర్గాలకు సంక్షేమం, అభివృద్ధి జరుగుతోందని తెలిపారు.

'ఇద్దరు మెంటల్ కేసుల మధ్యలో ఒక పీకే కనిపించాడు. పవన్ సినిమా తీయాలనుకుంటే ఇదే పేరు పెట్టుకోవచ్చు. ట్యాగ్ లైన్ కింద బొక్కలో బాబు, 7691 అని పెట్టుకోవచ్చు. చంద్రబాబు పరామర్శకి పవన్ వెళ్లినప్పుడు ఆయన బాగోగులు అడగాలి. జైలులోకి పవన్ వెళ్లేటప్పుడు బీజేపీతో ఉండి.. అక్కడ చంద్రబాబుతో తాళి కట్టించుకుని టీడీపీతో పొత్తు పెట్టుకున్నారు. బయటకు వచ్చాక పొత్తు ప్రకటన చేశారు. రాజకీయాల్లోకి వచ్చాక సినిమా డైలాగులు వేస్తే



కుదరదు. తండ్రి జైల్లో ఉంటే కొడుకు స్పెషల్ ఫ్లైట్‌లో ఢిల్లీ వెళ్లటానికి సిగ్గుండాలి. తన తండ్రి నిజ స్వరూపాన్ని లోకేష్ జాతీయ స్థాయిలో చెప్తాడంట. ఢిల్లీలో అందరి కాళ్లు పట్టుకోవటానికే లోకేష్ ఢిల్లీ వెళ్లారు. ప్రజాధనాన్ని విచ్చలవిడిగా దోచుకున్నారు. గంటకి కోటిన్నర చొప్పున లాయర్లకి ఇచ్చి వాదించినా కోర్టులు నమ్మలేదు. చంద్రబాబు, పవన్ పొత్తుల గురించి ఈ రాష్ట్ర ప్రజలకు తెలియదా?. ఇవ్వాళ కొత్తగా పొత్తు గురించి చెప్పాలా? ఎన్ని పార్టీలు కలిసి వచ్చినా గోదావరి, కృష్ణానదిలో కొట్టుకుపోవాల్సిందే'నని జోగి రమేష్ ?దుయ్యబట్టారు. చంద్రబాబు తన అవినీతిలో పవన్ కల్యాణ్‌కు ఎంత వాటా ఇచ్చారో చెప్పాలన్నారు. పవన్, చంద్రబాబు కలిసే ఉన్నారని, కొత్తగా కలిసేదేమిటని ఎద్దేవా చేశారు. లోకేశ్, చంద్రబాబు, పవన్ కల్యాణ్ చరిత్ర ఈ రాష్ట్ర ప్రజలకు తెలుసునన్నారు. వీరు ఎప్పుడు ఎవరితో పొత్తు పెట్టుకుంటారో తెలియదన్నారు. వీరిది నీచసంస్కృతి అన్నారు. జగన్ ఒక వీరుడు, ధీరుడు... దమ్మున్న మొనగాడు.. ఆయనను చూసి కొంచెమైనా నేర్చుకోండి అన్నారు. ఈ రోజు యుద్ధం ఇప్పటికే ప్రారంభమైందని, మీ పతనం ఆరంభమైందని, అలాగే అంతం కూడా కాబోతుందన్నారు.

2024 ఎన్నికల్లో చంద్రబాబు, పవన్ ఎవరెవరు కలిసి వచ్చినా ఆ తర్వాత చంద్రబాబు జైల్లో, కృష్ణా, గోదావరి నదుల్లో కొట్టుకుపోతారన్నారు. పవన్ బీజేపీతో సంసారం చేస్తూ, టీడీపీతో కలిశారన్నారు. ఏపీ చిత్రపటాన్ని ప్రపంచంలో చూపిస్తానని చెప్పిన చంద్రబాబు, ఇప్పుడు అవినీతిలో మాత్రం మన దేశాన్ని చూపించారని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ ఇప్పుడు జగన్ పాలన ఆదర్శవంతంగా ఉందన్నారు.

# గొప్ప డాక్టర్లు అవ్వండి.. ప్రజలకు మంచి వైద్యం అందించండి

-మొదటి పేజి తరువాయి

మీరంతా అత్యున్నత స్థాయికి చేరుకోవాలి అని విద్యార్థులను ఉద్దేశించి ఆకాంక్షించారు సీఎం జగన్. స్వతంత్రం వచ్చాక ఏపీలో కేవలం 11 మెడికల్ కాలేజీలే ఉన్నాయి. అందుకే ఈ 11 మెడికల్ కాలేజీలకు మరో 17 మెడికల్ కాలేజీలను చేర్చి 28 మెడికల్ కాలేజీల దిశగా అడుగులు వేస్తున్నాం. ప్రతీ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఓ మెడికల్ కాలేజీ ఉండబోతోంది. ఇవాళ ఐదు మెడికల్ కాలేజీలు ప్రారంభించుకున్నాం. వచ్చే ఏడాది మరో ఐదు మెడికల్ కాలేజీలు ప్రారంభిస్తాం. ఆ మరుసటి ఏడాది మరో ఏడు కాలేజీలు ప్రారంభిస్తాం. ఈ 17 మెడికల్ కాలేజీలు కట్టడం కోసం దాదాపు రూ.8,480 కోట్లు ఖర్చు చేస్తున్నాం. ఈ కాలేజీల వల్ల కొత్తగా 2,250 ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులోకి రానున్నాయి. దీంతో.. మొత్తంగా ఎంబీబీఎస్ సీట్ల సంఖ్య 4,735 సీట్లకు చేరుతుంది. ఈ ఒక్క ఏడాదే 609 పీజీ సీట్లు అందుబాటులోకి వచ్చాయి.

మంచి డాక్టర్లు అయ్యి.. ప్రజలకు ఉపయోగపడాలి. ఇదే నేను మీ నుంచి కోరుకుంటున్నా. అందుకే ఖర్చు ఎంతైనా వెనకాడడం లేదని తెలిపారాయన. రాబోయే రోజుల్లో.. వెనకబడిన ప్రాంతాల్లో మెడికల్ కాలేజీలు వస్తాయి. గిరిజన ప్రాంతాలతో పాటు వైద్యసదుపాయాలకు దూరంగా మారుమూల ప్రాంతాల్లోనూ మెడికల్ కాలేజీల ఏర్పాటు ఉండనుందని సీఎం జగన్ తెలిపారు.

ఏపీ ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందాలి. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ తీసుకొచ్చాం. హెల్త్ సెక్టార్‌లో 53 వేలమందిని రిక్రూట్ చేశాం. కొత్తగా 18 నర్సింగ్ కాలేజీలను తీసుకొస్తున్నాం. ప్రస్తుత కాలేజీల్లో మౌలిక సదుపాయాల్ని మెరుగుపరుస్తాం. వైద్య రంగంలో ఖాళీ పోస్టులు భర్తీ చేస్తున్నాం అని సీఎం జగన్ వివరించారు.

ఇంకా సీఎం జగన్ ఏమన్నారంటే..

ఈరోజు 5 మెడికల్ కాలేజీలు విజయనగరం, రాజమండ్రి, ఏలూరు, మచిలీపట్నం, నంద్యాల ప్రారంభించాం. ఐదు చోట్ల ఫస్టియర్ అడ్మిషన్లకు కూడా ఈరోజు పిల్లలను తీసుకొనే పరిస్థితిలోకి అడుగులు వేగంగా ముందుకు వేయగలుగుతున్నాం. ప్రతి పార్లమెంటును ఒక జిల్లాగా చేయడమే కాకుండా ప్రతి పార్లమెంటు స్థాయిలో ఒక మెడికల్ కాలేజీ పెట్టే కార్యక్రమం ఇనీషియేట్ చేస్తున్నాం. దీని వల్ల ఏం జరుగుతుందంటే.. టెరిషరీ కేర్ అన్నది ప్రతి పార్లమెంటు స్థాయిలోకి మనం తీసుకొని పోగలుగుతాం. ఎప్పుడైతే మెడికల్ కాలేజీ అవైలబుల్‌గా ఉంటుందో అప్పుడు ఆ మెడికల్ కాలేజీతో పాటు ప్రొఫెసర్లుగానీ, పోస్ట్ గ్రాడ్యుయేట్ స్టూడెంట్లుగానీ వీళ్లందరూ అవైలబుల్‌గా ఉండటం కూడా ఒక గొప్ప మార్పు టెరిషరీ కేర్‌లో జరుగుతుంది. ెరిషరీ కేర్ పెరగడం వల్ల ప్రజలకు మంచి జరుగుతుంది. ఇది ఒక ఎత్తయితే వేల మంది పిల్లలను మంచి డాక్టర్లుగా తయారు చేసే గొప్ప ఇన్‌స్టిట్యూషన్స్‌ను కూడా రాష్ట్రంలో క్రియేట్ చేయగలుగుతున్నాం. ఈరోజు ప్రారంభం అవుతున్న విజయనగరం, రాజమండ్రి, ఏలూరు, మచిలీపట్నం, నంద్యాల ఈ 5 మెడికల్ కాలేజీల్లో దాదాపు 750 ఎంబీబీఎస్ సీట్లతో పిల్లలు డాక్టర్లు కాబోతున్నారు. ఎగ్జిస్టింగ్ మెడికల్ కాలేజీలన్నింటిలోనూ సదుపాయాలన్నీ అప్‌గ్రేడ్ చేయగలిగాం. ఆల్ ది పెండింగ్ వేకెన్సీస్, విత్ ఎ జీరో వ్యాకెన్సీ పాలసీ తీసుకుని రావడం వల్ల దాదాపు ఈ ఒక్క సంవత్సరంలోనే 609 కొత్త పీజీ సీట్లు అందుబాటులోకి



రాగలిగాయి. భవిష్యత్‌లో మరో 2,737 పీజీ సీట్లు కూడా వీటి ద్వారా రానున్న రోజుల్లో అందుబాటులోకి వస్తాయి. ఈరోజు ప్రారంభం అవుతున్న విజయనగరం, రాజమండ్రి, ఏలూరు, మచిలీపట్నం, నంద్యాల ఈ 5 మెడికల్ కాలేజీల్లో దాదాపు 750 ఎంబీబీఎస్ సీట్లతో పిల్లలు డాక్టర్లు కాబోతున్నారు. రేపు సంవత్సరం పాడేరు, పులివెందుల, మార్కాపురం, మదనపల్లె, ఆదోని, ఇలాంటి బ్యాక్‌వర్డ్ ఏరియాల్లో కూడా మెడికల్ కాలేజీలు వస్తున్నాయి. ఈ ఎంబీబీఎస్, పీజీ మెడికల్‌కాలేజీల్లో సీట్లు మాత్రమే కాకుండా గవర్నమెంట్ నర్సింగ్ కాలేజీలను డెవలప్ చేస్తున్నాం. ఇప్పటి వరకు దాదాపు 1090 నర్సింగ్‌సీట్లు ఉంటే మరో 18 నర్సింగ్ కాలేజీలను తీసుకొస్తున్నాం. వీటి ద్వారా మరో 1200 నర్సింగ్ సీట్లు అందుబాటులోకి వస్తున్నాయి. ఉన్న 11 మెడికల్ కాలేజీల్లోనూ ప్రతి కాలేజీలోనూ ఎన్‌ఏబీహెచ్, ఎన్‌ఎఫ్‌సీ మార్గదర్శకాలకు అనుగుణంగా కాలేజీలను నాడు%--%నేడు ద్వారా అన్నింటినీ అప్‌గ్రేడ్ చేస్తున్నాం. నాడు%--%నేడు కార్యక్రమాలు అన్నింటి మీద దాదాపు రూ.3,820 కోట్లు వెచ్చిస్తున్నాం. ఒక ప్రణాళికాబద్ధంగా గ్రామ స్థాయిలో నుంచి మార్పులు తీసుకొస్తున్నాం. ఒకపక్క క్యూరేటివ్ క్యూర్ ఎంత అవసరమో, ప్రివెంటివ్ కేర్ కూడా అంతే అవసరం. దేశానికే మార్గదర్శకంగా నిలబడే విధంగా అడుగులు పడటం జరిగింది. ప్రివెంటివ్ కేర్‌లో ఎప్పుడూ చూడని అడుగులుపడ్డాయి. 10,032 విలేజ్ క్లినిక్స్ ఏర్పాటయ్యాయి. ఆ విలేజ్ క్లినిక్స్‌లో సీహెచ్‌వో, ఏఎన్ఎం, ఆశా వర్కర్ ఉంటారు. గ్రామస్థాయిలో 105 రకాల మందులు అక్కడ ఇవ్వడం జరుగుతుంది. 14 రకాల డయోగ్నస్టిక్ టెస్టులు చేస్తారు. మరో 542కు సంబంధించిన అర్బన్ క్లినిక్స్ తీసుకొచ్చాం. ఈ విలేజ్ క్లినిక్స్‌ను ప్రివెంటివ్ కేర్ దిశగా అడుగులు వేయిస్తున్నాం. ప్రతి మండలానికీ కనీసం 2 పీహెచ్‌సీలు ఉండేట్లుగా చేస్తున్నాం. ఇద్దరు డాక్టర్లు ఉండేట్లు చేస్తున్నాం. ప్రతి పీహెచ్‌సీలోనూ నలుగురు డాక్టర్లు, ఒక 104 వాహనం ఉండేట్లు చేస్తున్నాం. ప్రతి నెలా గ్రామానికి 2 సార్లు వెళ్లేటట్లు చేస్తున్నాం. దీని వల్ల 6 నెలల్లో ఎవరికి ఏ రోగముంది, ఎవరికి బీపీ, షుగర్, ఏ రకమైన ప్రాబ్లమ్స్ ఉన్నాయని పూర్తిగా చెప్పే ఒక ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ తెచ్చాం. గవర్నమెంట్ ఆస్పత్రుల్లో మందులు తీసుకుంటే నయం కాదు అని చాలా మంది అనుకుంటారు. ఈరోజు అన్ని గవర్నమెంట్ ఆస్పత్రుల్లో డబ్ల్యూహెచ్‌వో జీఎంపీ మందులు మాత్రమే ఆంధ్రరాష్ట్రంలో ఉన్నాయి. ఆరోగ్యశ్రీ సేవలు మనం రాకముందు నామమాత్రంగా ఉండేవి. 1050 ప్రొసీజర్లు ఉంటే, ఈరోజు 30255 ప్రసీజర్లకు విస్తరించాయి.

కాక్లియర్ ఇంప్లాంట్‌దాకా కవర్ అవుతున్నాయి.

వైద్యం ఖర్చు రూ.1000 దాటితే అది ఆరోగ్యశ్రీ పరిధిలోకి రావాలని తపన, తాపత్రయంతో ఆరోగ్యశ్రీ పరిధిని విస్తరిస్తున్నాం. గతంలో ఆరోగ్యశ్రీ ఎంపానెల్ 900 హాస్పిటల్స్ ఉంటే, ఈరోజు 2285కు విస్తరించాయి. గతంలో ఆరోగ్యశ్రీ బడ్జెట్ రూ.1100 కోట్లు కూడా లేని పరిస్థితి ఉంటే, ఈరోజు రూ.3,600 కోట్లకు అందుతోంది. ప్రతి మండలానికి 108, రెండు 104 వాహనాలు ఉండేట్లుగా 1514 కొత్త వాహనాలు కొనుగోలు చేశాం. తల్లీ బిడ్డ ఎక్స్‌ప్రెస్ కలుపుకుంటే 2,204 అంబులెన్స్ వాహనాలు రాష్ట్రంలో తిరుగుతున్నాయి. ఇలా ఏ రాష్ట్రంలోనూ తిరగడం లేదు. రాష్ట్రంలో ఈ నాలుగు సంవత్సరా కాలంలో మనం రిక్రూట్ చేసిన హెల్త్ డిపార్ట్ మెంట్‌స్టాఫ్ 53,126 మంది.

నేషనల్ యావరేజ్ స్పెషలిస్ట్‌డాక్టర్లకు సంబంధించి 61 శాతం అవైలబుల్ ఉంటే, స్టేట్‌యావరేజ్ కేవలం 3.96 శాతం మాత్రమే.

స్పెషల్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్ పెట్టి, ప్రత్యేక బోర్డు పెట్టి వెంట పడుతున్నాం.

జాతీయ స్థాయిలో నర్సుల పోస్టులు ప్రభుత్వాస్పత్రుల్లో వేకెన్సీ 27 శాతం. రాష్ట్ర యావరేజ్ జీరో.

జాతీయ స్థాయిలో ల్యాబ్ టెక్నీషియన్ల వేకెన్సీలు గవర్నమెంట్ ఆస్పత్రుల్లో 33 శాతం. స్టేట్ యావరేజ్ జీరో. ఇవన్నీ కూడా ఎందుకు చెప్పాల్సి వస్తోందంటే.. ఇక్కడ నుంచి మంచి డాక్టర్లు రావాలి. మంచి పీజీ స్టూడెంట్లు రావాలి. మంచి మనసు రావాలి, మీరు కూడా పేదవాళ్లకు ఉపయోగపడే పరిస్థితి రావాలి. ఇప్పటి వరకు బటన్ నొక్కితే నేరుగా డీబీటీ పద్ధతిలో 2.35 లక్షల కోట్లు పేద ప్రజల ఖాతాల్లోకి నేరుగా లంచాలు, వివక్షకు చోటు లేకుండా చేయగలిగాం. ఇంటి తలుపు తట్టి పెన్షన్‌ను ప్రతి గడపకూ తీసుకొని పోగలిగాం. ఇంటి తలుపుతట్టి రేషన్ కార్డు, రేషన్ బియ్యం, ప్రతి గడప ముంగిటకు చేర్చగలిగాం. ప్రతి ఇంటినీ జల్లెడ పట్టి ఇంటి స్థలం లేని వారు ఉన్నారా అని వెతికి, అప్లికేషన్‌పెట్టించి 30 లక్షల ఇంటి స్థలాలను పేదవాళ్లకు ఇవ్వగలిగాం. 22 లక్షల ఇళ్లు వేగంగా ఇళ్ల నిర్మాణం జరుగుతోంది. ఎవరికి ఏ సర్టిఫికెట్ కావాలన్నా ఇంటింటికీ వెళ్లి జల్లెడ పట్టి అవసరాలు తీరుస్తున్నాం. జగనన్న సురక్షలో 98 లక్షల సర్టిఫికెట్లు అందజేశాం. ఈరోజు ఈ కార్యక్రమంతో పాటు ఇంకో మంచి కార్యక్రమం చేస్తున్నాం. జగనన్న ఆరోగ్య సురక్ష అని ఈరోజు ప్రారంభించాం. ప్రతి ఇంటికీ వెళ్లి జల్లెడ పట్టి ఆ ఇంట్లో ఎవరికి ఏరకమైన సమస్య ఉన్నా 7 రకాల టెస్టులు, 5 దశల్లో యాక్టివిటీ మొదలు పెట్టాం. 4వ ఫేజ్ హెల్త్ క్యాంపు, సెప్టెంబర్ 30న మొదటి హెల్త్ క్యాంపు, తర్వాతి 45 రోజులు రాష్ట్రంలో ప్రతి గ్రామంలోనూ హెల్త్‌క్యాంపులు విస్తరించి పూర్తవుతాయి. గ్రామం మొత్తం మ్యాపింగ్ అవుతుంది. ప్రతి ఇంట్లో ఏ సమస్య ఉన్నా వాళ్లకు ఫ్రీగా టెస్టులు చేస్తాం. మందులు ఇవ్వబోతున్నాం. తర్వాత హ్యాండ్ హోల్డింగ్ చేయబోతున్నాం. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ ద్వారా అడుగులు వేయబోతున్నాం. మీ అందరి సహాయ సహకారాలు రావాలి, కావాలి అని మనస్ఫూర్తిగా అడుగుతున్నా. కొన్ని మాటలు ఎప్పుడూ కూడా నా మనసుకు తడుతుంటాయి. నాట్ ఆల్ ఏంజిల్స్ హావ్ వింగ్స్. సమ్ హ్యావ్ స్టెతస్కోప్స్. కీప్ దిస్ ఇన్‌మైండ్. ఇది ఇక్కడే రాసి సంతకం కూడా పెట్టా. ప్రజలకు మీరు చేయబోయే కార్యక్రమం, మంచి పోస్టు గ్రాడ్యుయేట్లు, మంచి డాక్టర్లుగా అవుతారు. ఆల్ ద వెరీ బెస్ట్.

# 75+ 75+ 25 =175

అమరావతి, సెప్టెంబర్ 16,( జన సూర్య శ్రీ డెస్క్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాజకీయాలు రోజురోజుకు వేడెక్కుతున్నాయి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జైలుకు వెళ్లిన తర్వాత ఆంధ్ర రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులు చోటు చేసు కొన్నాయి రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడ చూసినా రాజకీయ చర్చ లే కొనసాగుతున్నాయి ఈ నేపథ్యంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీతో కలిసి పోటీ చేస్తామని ప్రకటించడంతో తెలుగుదేశం జనసేన పార్టీ నాయకులు కార్యకర్తల్లో నూతన ఉత్సాహం ఉప్పొంగుతుంది ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాజకీయం మొత్తం ఢిల్లీ పెద్దల కనుసన్నల్లో నడుస్తుందన్న విషయం విధితమే. గత ఎన్నికల్లో జనసేన పొత్తు లేకపోవడంతో తెదేపా 23 సీట్లకే పరిమితమైందని పలువురు రాజకీయ వేత్తలు పేర్కొంటున్నారు. 2019 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ 23 అసెంబ్లీ స్థానాల్లో విజయం సాధించగా జనసేన 1 సీటు తో బోణీ కొట్టింది. అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనూహ్య రీతిలో 151 అసెంబ్లీ స్థానాల్లో తిరుగులేని విజయం సాధించింది. 2019 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ దాదాపు 80 అసెంబ్లీ స్థానాల్లో కేవలం నాలుగు నుంచి ఆరు వేల లోపు ఓట్ల తేడాతో ఓటమి చవి చూడాల్సి వచ్చింది. కానీ జనసేన అప్పటికే ప్రతి నియోజకవర్గంలో నాలుగు నుంచి 15 వేల ఓట్లు సాధించింది. అంటే తెదేపా జనసేన పొత్తు ఉండి ఉంటే 105 నుంచి 125 ఎమ్మెల్యేలతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ఉండేదని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. అనంతరం జరిగిన పరిణామాలతో జనసేన ఓట్ బ్యాంక్ శాతం కోస్తాలో అమాంతం పెరగడం, రాయలసీమలో ఒక మోస్తారుగా పెరగడం జరిగిందని పలువురు రాజనీతిజ్ఞులు పేర్కొంటున్నారు. ఇటీవల నిర్వహించిన కొన్ని సర్వేలలో సీఎం అభ్యర్థిగా పవన్ కళ్యాణ్ మొదటి స్థానంలో నిలవడం గమనార్హం. ఇకపోతే పవన్ కళ్యాణ్ కు కేంద్ర పెద్దల ఆశీర్వాదం పుష్కలంగా ఉండడం, బలమైన సామాజిక వర్గం అండగా ఉండడం ,మరీ ముఖ్యంగా యువత, నిరుద్యోగులు, పవన్ వెన్నంటే ఉండడం కలిసి వచ్చే అంశాలుగా ఉన్నాయి. చంద్రబాబు నాయుడు పై అనూహ్యంగా కేసులు బనాయించడం, ఆ వెంటనే రిమాండ్ కు పంపడం జరిగిపోయాయి. ఇక ఆంధ్రప్రదేశ్ లో బలంగా ఉన్న జగన్ ను ఎదుర్కోవాలంటే కేంద్ర పెద్దల ఆలోచనలు అండదండలు చాలా అవసరం. అలాగే గెలుపు కోసం అత్యధిక ఓటు బ్యాంకు తప్పనిసరి. ఇలాంటి సందర్భాల్లో పలువురు మేధావులు ఆలోచించి ఎలాగైనా జగన్ ను గద్దె దింపడమే లక్ష్యంగా జనసేన, తెలుగుదేశం పార్టీలు 75 స్థానాల చొప్పున పోటీ చేస్తూ మిగతా 25 స్థానాల్లో బిజెపితో పొత్తు కుదుర్చుకుంటే ఒక్క దెబ్బకు రెండు పిట్టలన్న చందంగా అటు వైసిపి ఓటమి ఇటు కూటమి గెలుపు గా వ్యూహం రచిస్తున్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా సీఎం అభ్యర్థిగా పవన్ ను బరిలోదించనున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది.

## తప్పుడు ఆరోపణలతోనే చంద్రబాబును అరెస్ట్ చేశారు

-మొదటి పేజి తరువాయి



డెవలప్ మెంట్ ప్రాజెక్టుకు సంబంధించిన పూర్తి వివరాలతో కూడిన వెబ్ సైట్ ను టీడీపీ ప్రజల ముందుకు తీసుకువచ్చింది. దీనిపై ఏపీ టీడీపీ అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు స్పందించారు. ఈ వెబ్ సైట్ లోని వివరాలు పరిశీలిస్తే, చంద్రబాబు ఏంచేశారో, యువత భవితకోసం ఎంతగా తపనపడి, ఎంత ప్రణాళికాబద్ధంగా పనిచేశారో, ఈ ప్రభుత్వం ఏవిధంగా దుష్ప్రచారం చేస్తుందో ప్రజలకు తెలుస్తుందని అన్నారు. వెబ్ సైట్ ఆవిష్కరణ కార్యక్రమంలో టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యుడు, శాసనమండలిలో టీడీపీ పక్షనేత యనమల రామకృష్ణుడు, నేతలు చింతకాయల అయ్యన్నపాత్రుడు, నిమ్మల రామానాయుడు, కొమ్మారెడ్డి పట్టాభిరామ్, ధూళిపాళ్ల నరేంద్ర కుమార్, బీద రవిచంద్ర యాదవ్, భూమిరెడ్డి రామ్ గోపాల్ రెడ్డి, పరుచూరి అశోక్ బాబు, తెనాలి శ్రావణ్ కుమార్, మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**ప్రజలకు వాస్తవాలు తెలియజేయడానికే ఈ వెబ్ సైట్: అచ్చెన్న**

స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్ లో ఎలాంటి అవినీతి జరగలేదని నిరూపించే వాస్తవాలను ప్రతిరోజు ప్రజల ముందు ఉంచుతున్నాం. చంద్రబాబునాయుడి లాంటి జాతీయ నాయకుడు తప్పుచేయలేదనే వాస్తవం ప్రపంచవ్యాప్తంగా తెలియాలనే అన్ని ఆధారాలతో కూడిన వాస్తవాలను పబ్లిక్ డొమైన్ లో పెట్టాలని నిర్ణయించుకున్నాం. (ఏపీ స్కిల్ డెవలప్ మెంట్ (ట్రూత్ డాట్ కామ్) అనే వెబ్ సైట్ లో స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్ ఏర్పాటు చేయడం వెనకున్న ఆవశ్యకత మొదలు మొత్తం ప్రాజెక్ట్ అమలైన తీరు...దానివల్ల లబ్ధిపొందిన వారి వివరాలన్నీ పొందుపరిచాం. 2014 నవంబర్లో సీమెన్స్ సంస్థ నుంచి అప్పటి ప్రభుత్వానికి వచ్చిన ప్రతిపాదన మొదలు, తదనంతరం జరిగిన అన్ని పరిణామాలను వరుసక్రమంలో పూసగుచ్చినట్టు గా వెబ్ సైట్లో వివరించాం.

## ఏర్పాట్లు పక్కగా ఉండాలి



మొదటి పేజి తరువాయి

సమావేశాలు ఎన్ని రోజులు నిర్వహించాలి, ఏఏ అంశాలపై చర్చ జరగాలనే అంశాలపై చర్చించారు. చీఫ్ విప్‌లు ముదునూరి నాగరాజ వర ప్రసాద రాజు, జంగా కృష్ణమూర్తి, కాపు రామచంద్రారెడ్డి, ఇతర అధికారులు హాజరయ్యారు. సమావేశాల్లో ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు మంత్రి బుగ్గన తెలిపారు. సమావేశాలు ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలని సూచించారు. అసెంబ్లీ సమావేశాలను ఫలవంతం చేయాలని, అభివృద్ధిపై చర్చించాలని చెప్పారు. వ్యక్తిగత విమర్శలకు స్థానం కాదని విపక్ష నేతలకు సూచించారు.

## చంద్రబాబుకు జరిగిన అన్యాయం గురించి చెప్పేందుకే ఢిల్లీ వచ్చా:

-మొదటి పేజి తరువాయి

అందిందని నిరూపించలేకపోయారని తెలిపారు.

ఏపీ ప్రభుత్వం కావాలనే చంద్రబాబును తప్పుడు కేసులో ఇరికించిందని అన్నారు. ఎలాంటి కుంభకోణం జరగలేదని నేను నిరూపించగలను అని సవాల్ విసిరారు. అన్ని పత్రాలు చూపించి అవినీతి జరగలేదని నిరూపిస్తా



అని స్పష్టం చేశారు. చంద్రబాబుకు గానీ, మాకు గానీ ఎలాంటి డబ్బు అందినట్టు, మా ఖాతాల్లోకి నగదు బదిలీ అయినట్టు సీఐడీ వాళ్లు ఏమైనా నిరూపించగలిగారా? అని ప్రశ్నించారు. ఈ వ్యవహారంలో మేం ఎలాంటి తప్పిదానికి పాల్పడలేదని దీన్నిబట్టే అర్థమవుతోందని లోకేశ్ వివరించారు. న్యాయం కొద్దిగా ఆలస్యం కావొచ్చేమో కానీ, చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటికొస్తారని ధీమా వ్యక్తం చేశారు.

## రోజా దయచేసి అర్థం చేసుకోవాలి.. గౌరవంగా చెబుతున్నా: వంగలపూడి అనిత

**చంద్రబాబు లేకుంటే రోజాకు రాజకీయాల్లో అడ్రస్ లేదన్న వంగలపూడి అనిత**

**పక్కన అవినీతిపరుడిని పెట్టుకొని మీరే అలా మాట్లాడితే మేం ఎలా మాట్లాడాలని ప్రశ్న**

**వైసీపీ పరిస్థితి బురదలో పంది దొర్లినట్లుగా ఉందని వ్యాఖ్య**

**కొడాలి నాని ఏ ఒక్కరోజు ప్రజా సంక్షేమం గురించి మాట్లాడలేదని విమర్శ**

తమ పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు లేకుంటే మంత్రి రోజాకు రాజకీయాల్లో అడ్రస్ కూడా లేదని తెలుగు మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత అన్నారు. శుక్రవారం బెజవాడ దుర్గమ్మను దర్శించుకున్న అనంతరం ఆమె మాట్లాడుతూ... చంద్రబాబు లేకుంటే రోజా ఈ పాటికి ఎక్కడ ఉండేదో కూడా అర్థం కాకపోయేదన్నారు. రాజకీయాల్లో ఓనమాలు దిద్దించిన వ్యక్తి ఒకరు, సినిమా జీవితం ఇచ్చిన వ్యక్తి ఒకరు అలాంటి వారి గురించి ఇష్టారీతిన మాట్లాడే రోజాకు సభ్యత, సంస్కారం ఉన్నాయా? అని ప్రశ్నించారు. మీకు ప్రజల్లోకి రావడానికి ధైర్యం లేదని, పోలీసులను అడ్డుపెట్టుకొని రాజకీయాలు చేస్తున్నారని రోజాపై నిప్పులు చెరిగారు. పోలీసులు లేకుంటే జగన్ జీరో అన్నారు. పక్కన అవినీతిపరుడిని పెట్టుకొని, మీరూ అవినీతిలో కూరుకుపోయి ఎప్పుడు ఉంటుందో.. ఎప్పుడు ఊడుతుందో తెలియని పార్టీతో, ఎప్పుడు ఇంట్లో ఉంటాడో... ఎప్పుడు చంచల్‌గూడ జైలుకు వెళ్తాడో తెలియని వ్యక్తితో ఉండే రోజా వంటి వారే అంత ధైర్యంగా మాట్లాడుతుంటే నీతి, నిజాయతీ, ధైర్యం కలిగిన తాము ఎలా మాట్లాడాలన్నారు. 'రోజా దయచేసి అర్థం చేసుకోవాలి.. నేను గౌరవంగా చెబుతున్నాను.. ఇలాగే మాట్లాడితే ఇంట్లో నుండి బయటకి రాలేవ్.. నువ్వే కాదు.. నీ పిల్లలూ బయటకు రాలేరు, అది అర్థం చేసుకొని మాట్లాడాలి' అన్నారు. వైసీపీ పరిస్థితి బురదలో దొర్లిన పంది మాదిరిగా ఉందన్నారు. పంది బురదలో దొర్లుతూ అదే స్వర్గం అనుకుంటుందని, ఆ తర్వాత బయటకు వచ్చి ఇతరులకు ఆ బురదను పూసి, మీకు బురద అంటిందని చెబుతుందని, ఇప్పుడు వైసీపీ పరిస్థితి అలాగే ఉందన్నారు. వారు బురదలో ఉండి, తమకు అంటించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కొడాలి నాని వంటి వారు మంత్రిగా ఉన్నప్పుడు, ఇప్పుడు.. ఎప్పుడూ ప్రజాసంక్షేమం గురించి మాట్లాడలేదన్నారు. తిట్టడానికే మంత్రి పదవులు తీసుకున్న ఏకైక మంత్రి ఎవరైనా ఉన్నారా? అంటే అది కొడాలి నాని అని ఎద్దేవా చేశారు.

# రక్షణ కవచాన్ని పరిరక్షించుకుందాం

భూమిని ప్రమాదకరమైన కిరణాల నుంచి కాపాడే రక్షణ కవచం ఓజోన్. మరి అలాంటి ఓజోన్‌కే రక్షణ లేకుండా పోతుండడం బాధాకరం. ఈ విషయం భవిష్యత్ తరాలను భయ పెడుతుండడం అత్యంత సహజం. ఓజోన్ పొర గురించి సైన్స్ విద్యార్థులకు చాలా బాగా తెలుసు. మిగిలిన వారికే దీని విలువ గురించి, దీని ప్రభావం గురించి తెలియక చాలా 'పొర'పాట్లు చేస్తున్నారు. వీటిపై అందరికీ అవగాహన కలిగించేందుకు, ఓజోన్ పొరను కాపాడు కోవడంతో పాటు ఇతర బలమైన కారణాల రీత్యా సెప్టెంబర్ 16వ తేదీని ఓజోన్ డే (ఓజోన్ దినోత్సవం)గా నిర్ణయించారు. ఇంతకీ ఓజోన్ పొర అంటే ఏమిటి.. దాన్ని ఎందుకు జాగ్రత్తగా కాపాడుకోవాలో తెలుసుకుందాం. భూమికి రక్షణ కవచంగా నిలిచేది 'ఓజోన్ పొర' అని సైంటిస్టులు తేల్చారు. ఈ భూమిపై జీవరాశి ఉండటానికి ప్రధాన కారణం ఓజోనే. ఇది భూమి చుట్టూ ఒక గొడుగులా ఆవరించి కవచంలా ఉండి మనల్ని కాపాడుతుంది. ఈ పొర గనుక లేకపోతే భూమి అగ్ని గుండంగా మారి ఉండేది. ఓజోన్ అనేది మూడు పరమాణువులతో కూడిన ఆక్సీజన్ అణువు (ట్రై అటామిక్ ఆక్సీజన్ మాలిక్యూర్). ఇందులో ఉన్న అన్ని ఆక్సీజన్ పరమాణువులు రసాయనికంగా ఒకే లక్షణం ఉన్నవి కావు. కానీ మనం శ్వాస క్రియలో పీల్చే సాధారణ ద్విపరమాణుక ఆక్సీజన్ అణువులో మాత్రం రెండు పరమాణువులు ఒకే విధమైనవి. భూవాతావరణాన్ని నేలమీద నుండి పైకి పోయేకొద్ది అక్కడున్న భౌతిక ధర్మాల ఆధారంగా వీటిని కొన్ని పొరలుగా విభజించారు. నేలకు దగ్గరగా 20 కిలోమీటర్ల లోపే ఉన్న పొరను "ట్రొపొస్పియర్" అని, 20 కిలోమీటర్ల నుండి 50 కిలోమీటర్ల మధ్యన ఉన్న పొరను "స్ట్రాటో ఎక్స్‌స్పియర్ (స్ట్రాటో ఆవారణము) అని, ఆ తర్వాత "మీసో స్పియర్", "థర్మోస్పియర్", "ఎక్సోస్పియర్" అనే పొరలు సుమారు 5 వందల కిలో మీటర్ల వరకు వివిధ మార్గాల్లో విస్తరించి ఉన్నాయి. మన సాధారణ ఆక్సీజన్ అణువులు స్ట్రాటోస్పియర్లో ఓజోన్ అణువులుగా మారతాయి. ఇంత కీలకమైన పొరకు 1980లో రంధ్రం పడినట్లు సైంటిస్టులు గుర్తించారు. ఆ సమయంలోనే సూర్య కిరణాలు భూమి మీద నేరుగా తాకుతున్న విషయం బయట పడింది. అప్పటినుండి సైంటిస్టులు దీన్ని పరిరక్షించేందుకు సెప్టెంబర్ 16న దాదాపు 24 దేశాల ప్రతినిధులు మాంట్రియల్ నగరంలో సమావేశమై, ఓజోన్ పొర రక్షణ గురించి చర్చించారు. ఇందులో సుమారు 100 రకాల రసాయనాల వాడకాన్ని 2030 నాటికి అభివృద్ధి చెందిన, 2040 నాటికి అభివృద్ధి చెందుతున్న దేశాలలో పూర్తిగా అరికట్టడమే లక్ష్యం. 1987 సెప్టెంబర్ 16న మాంట్రియల్ ప్రోటోకోల్ పైన ప్రపంచ దేశాలు సంతకం చేశాయి. ఈ ఒప్పందంపై సంతకం చేసిన తేదీకి గుర్తుగా 'ఓజోన్ లేయర్ డే'ని నిర్వహించాలని తీర్మానించారు. భూమి మీద కాలుష్యం దెబ్బంటున్న కారణంగా ఓజోన్ పొరను పరిరక్షించడం లక్ష్యంగా ఐక్యరాజ్య సమితి ఏటా సెప్టెంబర్ 16న 'ప్రపంచ ఓజోన్ పొర సంరక్షణ రోజు'గా పాటించాలని 1994లో ప్రకటించింది. సూర్యుని నుండి విడుదలయ్యే సూర్యరశ్మిలో అతినీల లోహిత కిరణాలను అడ్డుకుంటూ వాటి నుంచి భూమిపై ఉన్న జీవజాలాన్ని రక్షిస్తున్నదే ఓజోన్ పొర. ప్రోటో ఆవరణానికి కింద 15 నుంచి 50 కి.మీ మందంగా ఉండే పొరనే ఓజోను పొరగా పిలుస్తారు. ఇది అతినీల లోహిత కిరణాలను వడపోసి సూర్యరశ్మిని భూమిపైకి పంపుతుంది. ఇది భూమి చుట్టూ వేసి గొడుగులా ఆవరించి ఉండి, ఒక కవచంలా కాపాడుతుంది. ఇప్పుడు ఓజోను పొర మానవ తప్పిదాలకు కనుమరుగై పోతుంది. అధిక ఇంధన వాడకం, మితి మీరిన రసాయనాలు ఉపయోగించడం, చెట్లు నరికి వేయడం, వంటి అంశాలు ఓజోన్ పొరను నాశనం చేస్తున్నాయి. ఈ ఓజోన్ పొర క్షీణత వల్ల మూలకణ మరియు పొలుసల కణ క్యాన్సర్లు, ప్రాణాంతక పుట్ట కురుపు, కంటి శుక్లాలు వంటి రోగాల బారిన ప్రజలు పడే అవకాశం ఉంది. కాలుష్య కారకాల నుండి ఓజోన్‌ను రక్షించేందుకు ఐక్యరాజ్య సమితి కొన్ని ప్రణాళికలు రూపొందించింది. దానినే మాంట్రియల్ ప్రోటోకోల్ అంటారు. స్ట్రాటోస్ఫియర్ పొరలో గాలిలోని ఆక్సిజన్ అణువులు ఓజోన్ అణువులుగా మారుతుంటాయి. అయితే ఆక్సిజన్ అణువులు ఓజోన్ అణువులుగా మారాలంటే అతి నీలలోహిత కిరణాలు కావాలి. సూర్యకాంతిలో దృశ్యకాంతితో పాటు ఎంతో తీవ్రతతో అతినీల లోహిత కాంతి, పరారుణ కాంతి కూడా కలిసి ఉంటుంది. అయితే అందులో అతి నీలలోహిత కాంతి బాగా శక్తివంతమైంది. కాబట్టి జీవ జాతులకు ప్రమాద కరమైంది కూడా. అలాంటి ప్రమాదకర అతినీల లోహిత కాంతిని ఆక్సిజన్ అణువులు శోషించు కోవడం ద్వారా ఓజోన్ అణువులుగా మారతాయి. అంటే ఓజోన్ ఏర్పడ్డం వల్ల అతినీల లోహిత కాంతి భూమి వైపు చేరే మోతాదు గణనీయంగా తగ్గిపోతుంది. అదే సమయంలో ఓజోన్ కూడా తిరిగి ఆక్సిజన్‌గా వియోగం చెందుతుంది. అందుకోసం కూడా తన ఉద్దీపన కొరకై అతి నీలలోహిత కాంతి అవసరంబీ అంటే ఓజోన్ తయారీలో లాగానే దాని విఘటనం లో కూడా అతి నీలలోహిత కాంతి ఖర్చవుతుంది. అంటే సూర్యుని కాంతిలోని ప్రమాదకర అతినీల లోహిత కాంతిని ఓజోన్ తన ఉత్పత్తి ప్రక్రియలోనూ, తన విఘటన ప్రక్రియలోనూ ఉపయోగించు కుంటోందన్న మాట. మరో మాటలో చెప్పాలంటే ఓజోన్ ఉనికి భూమి మీద ఉన్న జీవ జాలానికి డాలు లేదా కవచంలాగా ఉపయోగపడ్తుంది. ఓజోన్ పొర తనకున్న సహజ మందాన్ని ఏదైనా కారణం వల్ల పోగొట్టుకొన్నా, లేదా పూర్తిగా వినాశనం చెందినా ఓజోన్ పొరకు చిల్లు ఏర్పడింది అంటాము. ఓజోన్ తరిగిపోయే క్రమంలో ఏర్పడేది ఆక్సిజన్ అణువులు, ఆక్సిజన్ నవజాత పరమాణువులు. ఇవి తిరిగి ఓజోన్‌గా మారగలవు. అయితే ఓజోన్ విఘటనం ఈ విధంగా కాకుండా ఇతర మార్గాల్లో ధ్వంసం అయితే ౦౨ అణువులు, ౦ పరమాణువులు ఏర్పడవు. ఈ రోజుల్లో మనం తీసుకునే ప్రతీ నిర్ణయమూ ఓజోన్ పొరను దెబ్బ తీస్తోంది. భూతాపం పెరిగినా, వానలు కురవక పోయినా, అడవులు తగ్గిపోయినా, కాలుష్యం ఎక్కువైనా... ఇలాంటి అనర్థాలన్నీ ఓజోన్ పొరను దెబ్బతీసేవే. పాలపై మీగడలా... ఈ ఓజోన్ అనే వాయువు... సమస్యేమిటంటే... పెరుగుతున్న భూతాపం వల్ల నానాటికీ ఓజోన్ వాయువు తగ్గిపోతోంది. ఇలాగే పొర విచ్ఛిన్నం అవుతూ పోతే... కోట్ల మంది ప్రజలు, జంతువులు, పక్షులు, చెట్లు అన్నిటి పైనా వ్యతిరేక ప్రభావం పడుతుంది. చర్మంపై తీవ్రమైన సూర్య కిరణాలు పడి... కేన్సర్ వంటి రోగాలు వచ్చే ప్రమాదం ఉంది. అంతేకాదు... పిల్లలు పుట్టే అవకాశాలు కూడా తగ్గిపోతాయి.ఓజోన్ పరరక్షణ కోసం... భూతాపాన్ని తగ్గించేందుకు వీలయ్యే అన్ని చర్యలూ చేపట్టాలి. పర్యావరణాన్ని రక్షించే చర్యలు తీసుకోవాలి. చెట్లు నరికే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. ఇందుకోసం బలమైన చట్టాలు తేవాలి. అపార్ట్‌మెంట్లు, షాపింగ్ మాళ్లు నిర్మించేటప్పుడే... 33 శాతం మొక్కలు, చెట్లు పెంచేందుకు స్థలం ఉండేలా నిబంధనలు తేవాలి. సంప్రదాయ ఇంధన వనరుల స్థానంలో సోలార్ విద్యుత్ వాడకాన్ని పెంచడం ద్వారా... భూతాపాన్ని తగ్గిస్తూ... ఓజోన్ పొరను కాపాడేందుకు వీలవుతుంది.

# సంగీత సామ్రాజ్ఞి ఎం.ఎస్.సుబ్బులక్ష్మి



ఎం.ఎస్.సుబ్బులక్ష్మి లేదా ఎం.ఎస్.గా పేరుగాంచిన మదురై షణ్ముఖ వడివు సుబ్బులక్ష్మి (1916 సెప్టెంబర్ 16 - 2004 డిసెంబర్ 11) కర్ణాటక సంగీత విద్వాంసురాలు, గాయని, నటి. ఆమె భారతదేశ అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్న పురస్కారాన్ని పొందిన మొట్ట మొదటి సంగీత కళాకారిణి. ఆసియా నోబెల్ ప్రైజ్‌గా పరిగణించే రామన్ మెగసెసే పురస్కారం పొందిన తొలి భారతీయ సంగీత కళాకారిణి. తన జీవిత కాలంలో సంగీత ప్రపంచంలో బహుశా ఎవరూ సాధించని రికార్డులు, రివార్డులు ఆమె పాదాక్రాంత మయినాయి. ఆమె సంగీత ప్రపంచంలో ఎక్కని 'శిఖరం లేదు, పొందని బహుమానం లేదు. అత్యంత ప్రతిష్ఠాత్మక పురస్కారాలు ఎన్నో సుబ్బులక్ష్మి గాత్రానికి దాసోహ మంటూ ఆమె ముందు వాలాయి. తమిళనాడు రాష్ట్రంలోని మదురైలో న్యాయవాది సుబ్రహ్మణ్య అయ్యర్, వీణావాద్య విద్యాంసురాలు షణ్ముఖవడివు అమ్మాళ్ కు 1916 సెప్టెంబర్ 16 న జన్మించింది. చిన్నప్పుడు ఆమెను ముద్దుగా కుంజమ్మ అని పిలిచేవారు. తల్లి ఆమె తొలి గురువుగా 10 ఏళ్ళ ప్రాయం నుంచే సంగీత ప్రస్థానం ప్రారంభమైంది. సుబ్బులక్ష్మి శుద్ధ సంప్రదాయ కుటుంబంలో జన్మించి, భారతీయ సంప్రదాయాన్ని, సంస్కారాన్ని అమితంగా ప్రేమించింది. చదువు మానేసి అక్క, అన్నదమ్ములతో కలసి సంగీత సాధన చేసి, సెమ్మంగుడి శ్రీనివాస అయ్యర్ వద్ద సంగీతంలో శిక్షణ పొంది తన ప్రతిభకు స్పష్టమైన రూపునిచ్చి, తదనంతర కాలంలో జాతి గర్వించతగ్గ అంతర్జాతీయ సంగీత సామ్రాజ్ఞిగా ఎదిగింది. 1926 లో 10 సంవత్సరాల వయసులో గుడిలో పాటలు పాడడంతో తన తొలి సంగీత ప్రదర్శన మొదలైంది. నాటి నుండి సంగీత ప్రియులను తన మధుర స్వరంతో సంగీతంలో ఓలలాడిస్తూనే ఉంది. అప్పుడే తను మొట్టమొదటి సారిగా హెచ్.ఎం.వి కోసం ఆల్బమ్ అందించింది.

సుబ్బులక్ష్మిలోని ప్రతిభను గుర్తించిన తల్లి మధురై నుంచి చెన్నైకి మకాం మార్చటంతో ఆమె జీవితంలో మరో అధ్యాయం ప్రారంభమైంది. ఆమె 1933 లో మద్రాస్ సంగీత అకాడెమీలో తన మొట్ట మొదటి సంగీత కచేరీకి శ్రీకారం చుట్టింది. ఆనంద వికటన్ పత్రిక సీనియర్ ఎగ్జిక్యూటివ్, స్వాతంత్ర్య సమరయోధుడు, జాతీయవాది అయిన త్యాగరాజన్ సదాశివన్ తో 1940 లో ఆమె ప్రేమవివాహం అయింది. 1938 సంవత్సరంలో "సేవా సదనం" సినిమా ద్వారా సుబ్బులక్ష్మి సినీ సంగీత ప్రపంచంలో అడుగు పెట్టింది. తమిళ సినిమాలలో గాయనిగా తెరపై కూడా కనిపించి ప్రేక్షకులను అలరించింది. 1940 వ సంవత్సరంలో "శకుంతలై" అన్న తమిళ సినిమాలో ఆమె తొలిసారిగా గాయక నటిగా తెరపై కనిపించింది. 1945 వ సంవత్సరంలో నిర్మించ బడిన 'మీరా' చిత్రం హిందీలో పునర్నిర్మించ బడి కూడా విజయవంతం కావడంతో సుబ్బులక్ష్మి పేరు భారతదేశ మంతటికీ సుపరిచిత మయింది. 'మీరా' సినిమాలోని ఆమె నటనకు, గాన మాధుర్యానికి జాతీయ, అంతర్జాతీయ ప్రశంసలు లభించాయి. అది ఆమె ఆఖరి సినిమా. నుదుటి మీద ఎర్రటి కుంకుమ బొట్టు, చేతుల నిండా గాజులు, కళ్లకు నిండుగా కాటుక, కొప్పు నిండా మల్లెపూలు, చేతిలో తంబూర పట్టుకొని నిండైన విగ్రహంతో, భారతీయతకు ప్రతీకగా ఒంటినిండా పట్టుచీరతో సంగీత కచేరీ ప్రారంభించగానే శ్రోతలు ఆమె గాన లహరిలో మునిగిపోయే వారు. కర్ణాటక గానం ధ్యానంలా సాగేది. సుబ్బు లక్ష్మి పాడుతుంటే స్వయంగా అమ్మవారే పాడుతున్నట్లు భావించేవారు.

పదికి పైగా భాషల్లో ఎన్నో కృతులను, కీర్తనలును, శాస్త్రీయ, లలిత గీతాలను, భజనలు, జానపద గేయాలు, మరాఠీలో అభంగాలు, దేశభక్తి గేయాలు కూడా పాడారు. ఏ భాషలో పాడినా అదే తన మాతృభాష అన్నట్లుగా స్పష్టమైన భాషా నుడికారంతో భావయుక్తంగా ఆలపించడం సుబ్బులక్ష్మి ప్రత్యేకత. శృతి, లయ, ఆలపనతో పాటు భావాన్ని, భక్తిని సమ పాళ్ళలో వ్యక్తీకరించడంతో పాటు పామరులను సైతం శాస్త్రీయ సంగీతంతో మెప్పించడం ఆమెకు మాత్రమే సాధ్యం. సంక్లిష్ట సమాసాలతో కూడిన సంస్కృత భాషలోని భావం దెబ్బతినకుండా అలవోకగా ఆలపించడం ఆమె సాధన ద్వారా సాధించుకున్న గొప్ప వరం. త్యాగరాజు, ముత్తుస్వామి దీక్షితార్, శ్యామశాస్త్రి వంటి సంగీత దిగ్గజాలు రూపొందించిన గీతాలకు సుబ్బులక్ష్మి తన గాత్రం ద్వారా ప్రాణం పోశారు.మహాత్మా గాంధీకి ఎంతో ఇష్టమైన "వైష్ణవ జనతో, తేనె కహెరే, జో పీర్ పరాయీ జానేరే" వంటి గీతాలకు ప్రాణం పోసిన వ్యక్తి ఆమె. గాంధీజీ ప్రార్థన సమయములో ఆ పాటను పాడించు చుకునే వారు. భజనను మొక్కుబడిగా పాడటం వేరు, అలా పాడుతూ పూర్తిగా దైవ చింతనలో లీనమవడం వేరు అని మహాత్మా గాంధీ ఆమెను ప్రశంసించారు. ఐక్య రాజ్య సమితిలో పాడిన గాయనిగా చరిత్ర సృష్టించారు సుబ్బులక్ష్మి. ఆ సందర్భంలో న్యూయార్క్ టైమ్స్ పత్రిక సుబ్బులక్ష్మిని ప్రశంసిస్తూ తన సంగీతంతో సందేశాన్ని వినిపించగల సమర్థురాలిగా పేర్కొన్నాయి. రాయల్ ఆల్బర్ట్ హాల్, లండన్లో ప్రదర్శన యిచ్చినపుడు ఇంగ్లండ్ రాణిని కూడా తన్మయురాలిని చేసి ఆమె ప్రశంసలు పొందింది.

భారత ప్రభుత్వం 1954 పద్మభూషణ్ బిరుదు, సంగీత కళానిధి ది మ్యూజిక్ అకాడమి చెన్నై, తమిళనాడు 1965 మొట్ట మొదటి సారిగా అందుకున్న గాయకురాలు. డాక్టరేట్ శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయం అంధ్రప్రదేశ్ 1971, డాక్టరేట్ ఢిల్లీ యూనివర్సిటి ఢిల్లీ 1974, రామన్ మెగసెసే పురస్కారం, ఫిలిప్పీన్స్ ప్రభుత్వం 1974, పద్మవిభూషణ్ భారత ప్రభుత్వం1975,డాక్టరేట్ బెనారస్ యూనివర్సిటి ఉత్తర ప్రదేశ్ 1980, డాక్టరేట్ యూనివర్సిటి ఆఫ్ మద్రాస్ తమిళనాడు 1987, కాళీదాస్ సన్మాన్ మధ్యప్రదేశ్ ప్రభుత్వం 1988, ఇందిరా గాంధీ జాతీయ సమైక్యతా అవార్డు లాంటివి ఎన్నో ఆమెను వరించాయి. అత్యున్నత పురస్కారం భారతరత్నను 1998లో మొట్టమొదటి సారిగా అందుకుని చరిత్ర సృష్టించిన స్త్రీ. జీవిత సాఫల్య పురస్కారం ఢిల్లీ ప్రభుత్వం 2004 ఎం.ఎస్.సుబ్బులక్ష్మి తనకు పురస్కారం క్రింద వచ్చిన11 లక్షల రూపాయల నగదును స్వర్గీయ కంచి ఆచార్య చంద్ర శేఖరేంద్ర సరస్వతీ స్మృతి కట్టడానికి విరాళ మిచ్చారు. ఇంటింటా పవిత్ర సుమ సుగంధాలను వెదజల్లిన ' సుప్రభాత ' గీతమై ప్రతి ఇంటా ఆధ్యాత్మిక భావనలను విరజిమ్మిన విష్ణు సహస్రనామ నిత్యస్తోత్రమై ఈ ధరణీతలాన్ని కొన్ని దశాబ్దాల పాటు పులకింప చేసిన కర్ణాటక శాస్త్రీయ సంగీత స్వరధార 2004, డిసెంబర్ 11న శాశ్వతంగా మూగబోయింది. కాని ఆమె గొంతు మాత్రం విశ్వం ఉన్నంత కాలం ప్రపంచం అంతా మారు మోగుతూనే ఉంటుంది.

# ఇంజినీర్లకు స్ఫూర్తి ప్రదాత

నేడు మన దేశం సుభిక్షంగా పంట, పొలాలతో... వరద ముంపులేని ప్రాంతాలతో తులతూగడానికి కారణం ఓ మహామనిషి కృషి. ఊళ్లకు ఊళ్లనే తన గర్భంలో కలిపేసుకునే ఉగ్ర గంగను ఆపిన మహా శక్తివంతు డాయన. ఏడుకొండల వాడా... ఎక్కడున్నావయ్యా.. అంటూ అలసిసొలసిన భక్తునికి వేంకటేశుని పాదాల చెంతకు వెళ్లే అతి తేలికైన దారిని చూపించిన మహామేధావి. ఆయనే సుప్రసిద్ధ ఇంజనీర్, పండితుడు, ప్రముఖ అధికారి, మోక్షగుండం విశ్వేశ్వరయ్య. మూడు దశాబ్దాల క్రితం మోక్షగుండం నుంచి ఆయన కుటుంబీకులు మైసూరుకు వలస పోయినా, వారి జన్మస్థలి నామధేయ మైన మోక్షగుండం మాత్రం వారి వెన్నంటే వెళ్లి, మోక్షగుండం వారి ఇంటిపేరు అయింది. మోక్షగుండం గౌరవార్థం, ఆయన పుట్టిన రోజుని ఇంజనీర్ల దినోత్సవముగా జరుపుతారు. మోక్ష గుండం విశ్వేశ్వరయ్య (సెప్టెంబర్ 15, 1861 ం ఏప్రిల్ 12, 1962), గొప్ప ఇంజనీరు, పండితుడు, రాజనీతిజ్ఞుడు.1912 నుండి 1919 వరకు మైసూర్ దివాన్ గా పనిచేశారు.1955లో ఆయనకు భారత దేశపు అత్యున్నత పురస్కారమైన "భారతరత్న" లభించింది. ప్రజలకు చేసిన సేవలకు గాను బ్రిటిష్ ప్రభుత్వం తరపున "ఐదవ కింగ్ జార్జి నైట్ కమాండర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ఇండియన్ ఎంపైర్" బిరుదునిచ్చి సత్కరించారు.

విశ్వేశ్వరయ్య 1861, సెప్టెంబరు 15న బెంగుళూరు నగరానికి 60 మైళ్ళ దూరంలోగల చిక్క బళ్ళాపూర్ తాలూకా, ముద్దెన హళ్ళి అనే గ్రామంలో జన్మించాడు. అతను తల్లిదండ్రులు మోక్షగుండం శ్రీనివాస శాస్త్రి, వెంకట లక్ష్మమ్మ. వీరి పూర్వీకులు ఆంధ్ర ప్రదేశ్, ప్రకాశం జిల్లా లోని మోక్షగుండం గ్రామానికి చెందిన వారు.

మూడు శతాబ్దాల కిందట వారు మైసూరు రాష్ట్రానికి వలస వెళ్ళినా తెలుగు మాట్లాడ గలిగే వారు. ఆయన తండ్రి సంస్కృత పండితుడు, హిందూ ధర్మశాస్త్ర పారంగతుడే కాక ఆయుర్వేద వైద్యుడు కూడా. 12 ఏళ్ల ప్రాయంలో తండ్రిని పోగొట్టుకుని, విశ్వేశ్వరయ్య, తన ప్రాథమిక విద్యను బెంగళూరులోని చిక్బల్లాపూర్‌లో పూర్తి చేశారు. 1881 సంవత్సరంలో మద్రాసు యూనివర్శిటీ నుంచి బీఏ పట్టా పొందారు. పూనేలోని కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో ఇంజనీరింగ్ పూర్తి చేశారు. తరువాత తన 23వ యేట బొంబాయి ప్రజా పనుల శాఖలో అసిస్టెంట్ ఇంజనీరుగా చేరగా, అనంతరం భారత నీటి పారుదల కమిషను చేర వలసినదిగా ఆహ్వానం వచ్చింది.1906-1907 మధ్య కాలంలో ఆయనను భారత ప్రభుత్వం యెమెన్ లోని ఆడెన్ కి పంపించి అక్కడి నీటి పారుదల వ్యవస్థనూ, మురికి కాలువల వ్యవస్థను రూపకల్పన చేయమని కోరగా, నిర్దేశించిన పథకం ప్రకారం అక్కడ మంచి ప్రాజెక్టు విజయ వంతంగా పూర్తి చేశారాయన. మైసూర్ చాంబర్ ఆఫ్ కామర్స్, 1917లో బెంగుళూరులో ప్రభుత్వ ఇంజనీరింగు కాలేజి, మైసూరు విశ్వవిద్యాలయం నెలకొల్పటంలో, తిరుమల తిరుపతి ఘాట్ రోడ్డు ఏర్పాటులో, హైదరాబాదులోని పత్తర్‌గట్టి నిర్మాణానికి డిజైన్లో ప్రధాన పాత్ర ఉంది. దేశంలోనే తొలిసారిగా 1903లో ఆటోమేటిక్ ఫ్లడ్ గేట్ల పద్ధతిని కనుగొన్నారు.ఈ సూత్రం విజయవంతం కావడంతో దేశంలో పలుచోట్ల ఇదే తరహా పద్ధతిని ప్రవేశ పెట్టారు. రిజర్వాయిర్‌లో భారీగా చేరే నీటిని నిలువ వుంచగలిగే సదుపాయంతో పాటు డ్యామ్‌కు ఎటువంటి హాని తల పెట్టకుండా చూడటంలో ఈ ఫ్లడ్ గేట్లు ఎంతగానో ఉపయోగ పడ్డాయి.1908లో మూసి నదికి వరద రావడంతో హైదరాబాద్ నగరం ప్రమాదంలో చిక్కు కోగా హైదరాబాద్ ను వరద ముప్పు నుంచి రక్షించేందుకు అప్పటి నిజాం నవాబు, విశ్వేశ్వర్యను ఆహ్వానించి పరిష్కారం వెతకాలని కోరటంతో పటిష్టమైన నగర మురుగునీటి పారుదల పథకాన్ని రూపొందించారు. ఆ మూసీపై రిజర్వాయర్ నిర్మాణంలో హైదరాబాద్ నగరానికి వరద ప్రమాదం తప్పింది. విశాఖ పట్నం రేవును సముద్రపు కోత నుండి రక్షించే వ్యవస్థను రూపొందించడం లోనూ విశ్వేశ్వరయ్య పాత్ర ఉంది. ఆయన సలహా మేరకే గండిపేట్, హిమాయత్ సాగర్ జంట జలాశయాలను నిర్మించారు. మూసీ నుంచి తరలివచ్చే వరదకు అక్కడే అడ్డుకట్ట పడింది. ఈ జలాశయాల్లో నిల్వచేసిన నీళ్లే హైదరాబాదీల దాహార్తిని తీరుస్తున్నాయి.1911లో కంపేనియన్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ఇండియన్ ఎంపైర్ గా నియమితుడయ్యాడు.1927-1955 వరకు టాటా స్టీల్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్‌గా సేవలందించారు. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక 1955లో భారత దేశపు అత్యున్నత పురస్కారం భారతరత్న ప్రధానం చేశారు. లండన్ లోని ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సివిల్ ఇంజనీర్ గా బెంగుళూరు లోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అతనుకు గౌరవ సభ్యత్వం, భారతదేశం లోని ఎనిమిది విశ్వ విద్యాలయాలు గౌరవ డాక్టరేట్లతో సత్కరించాయి. నిండు నూరేళ్లు జీవించిన విశ్వేశ్వరయ్య... 1962 ఏప్రిల్ 14న ఆయన తుదిశ్వాస విడిచారు. ఆయన పేరు మీద భారతదేశ మంతా ఎన్నో విద్యా సంస్థలున్నాయి. విశ్వేశ్వరయ్యకు విద్యారంగం, ఇంజనీరింగ్ తదితర రంగాలలో విశేషమైన గుర్తింపు లభించింది. ఆయన జన్మశతి సంవత్సరంలో బెంగుళూరులో విశ్వేశ్వరయ్య పారిశ్రామిక, సాంకేతిక ప్రదర్శనశాల నెలకొల్ప బడింది.

భారత దేశంలోనే అతిపెద్దదైన కృష్ణా నదిపై నిర్మించిన "కృష్ణరాజ సాగర్" నిర్మాణ సమయంలో ఛీఫ్ ఇంజనీర్‌గా పనిచేశారు. దేశంలో చాలా డ్యామ్‌లు నిర్మించారు. ఆయన స్వస్థలంలో విశ్వేశ్వరయ్య మెమోరియల్ ట్రస్టు వారు ఒక స్మారక చిహ్నాన్ని నిర్మించారు. ఇందులో అతను సాధించిన పతకాలు, బిరుదులు, అతను వాడిన కళ్ళద్దాలు, కప్పులు, వెబ్ స్టర్ డిక్షనరీ, అతను విజిటింగు కార్డును ముద్రించే పరికరం లాంటి వస్తువులు ప్రదర్శనకు ఉంచారు.

## ఆంధ్రా నైటింగేల్ మంగమ్మ

జోలెపాళ్యం మంగమ్మ. అలనాటి రేడియో శ్రోతలకు సుపరిచితమైన పేరు. నేడు ఆకాశవాణి ప్రపంచము లోని అతిపెద్ద రేడియో ప్రసార వ్యవస్థలలో ఒకటి. భారత ప్రభుత్వ సమాచార , ప్రసార మంత్రిత్వశాఖ అధ్వర్యములో పని చేస్తుంది. రేడియో వార్తలు నిబద్ధతకు, విశ్వసనీయతకు తొలినాళ్ళ నుండి పేరు పొందాయి. సమాచార వ్యవస్థ పటిష్ఠంగా లేని రోజుల్లో రేడియో వార్తల కోసం జనం ఆసక్తిగా ఎదిరి చూసే వారు. ఒకప్పుడు రేడియో మాత్రమే ఒక సమాచార సాధనంగా ఉన్న పాతకాలపు మరచి పోలేని రోజులలో, ప్రజలకు వార్తలు ఎప్పటికప్పుడు తెలియచేస్తూ ప్రజలలో ఒకరిగా, అందరికీ ఆత్మీయులుగా వార్తా చదువ రులు తమ తమ శైలులలో సుస్థిర స్థానం సంపాయించు కొన్నారు. ఆకాశవాణిలో వార్తా చదువరులుగా, ఎంతగానో ప్రాచుర్యం పొందిన వారిలో న్యూస్ రీడర్ళది ప్రథమ స్థానం. ఆ విధంగా తెలుగులో ఇటు ప్రాంతీయ కేంద్రాలైన విజయవాడ, హైద్రాబాదు నుండి వచ్చే ప్రాంతీయ వార్తలు, అటు హస్తిన నుండి వచ్చే జాతీయ వార్తలు ప్రజలకు కావలిసిన విశేషాలను నిర్ణీత సమయ సారిణి ప్రకారం తెలియ చెప్పేవి.ఆ రోజుల్లో ఢిల్లీ నుంచి తెలుగు వార్తలు చదివే ఒక్కొక్కరిదీ ఒక్కొక్క బాణీ. ఎవరి స్టైల్ వారిదే. ప్రముఖ సినీ నటుడు కొంగర జగ్గయ్య,కపిల, కాశీపతి, శ్రీ వాత్సవ, కొత్తపల్లి సుబ్రహ్మణ్యం, పన్యాల రంగనాధరావు, వనమాలి ప్రసాద్, జోళిపాళ మంగమ్మ, కందుకూరి సూర్యనారాయణ, తిరుమలశెట్టి ?శ్రీరాములు, అద్దంకి మన్నార్, వావిలాల రాజ్యలక్ష్మి, దుగ్గిరాల పూర్ణయ్య, ఏడిద గోపాలరావు వార్తలు చదవడంతో తెలుగువారి హృదయాలకు సన్నిహితులయ్యారు. ఇలా ఎందరో మహానుభావులు. ఎవరికి ఎవరు తీసిపోరు. వార్తలు మధ్య నుంచి విన్నా చదువు తున్నది పలానా అని చెప్ప గలిగేలా తమదయిన తరహాలో వార్తలు చదివే వాళు ృ.ఆకాశవాణి ఢిల్లీ కేంద్రంలో తెలుగు న్యూస్ రీడర్‌గా, ఢిల్లీ తెలుగు న్యూస్ విభాగంలో దశాబ్ధ కాలానికి పైగా సేవలందించిన మంగమ్మ తెలుగు రేడియో శ్రోతలకు చిర పరిచయస్థురాలు. "ఆకాశవాణి.. వార్తలు చదువుతున్నది జోలిపాళ్యం మంగమ్మ" అంటూ తెలుగు శ్రోతలకు వార్తలు వినిపించిన చిరపరిచిత స్వరం ఆమెది. జోలిపాళ్యం మంగమ్మతో పాటు , విభాగ అధిపతి దుగ్గిరాల పూర్ణయ్య, మామిళ్లపల్లి రాజ్యలక్ష్మీ, కందుకూరి సూర్యనారాయణ, ఏడిద గోపాలరావు, అద్దంకి మన్నార్ తదితరులు ఆమె సహచరులు.జోలెపాళ్యం మంగమ్మతెలుగు రచయిత్రి, రేడియో వార్తా చదువరి. మంగమ్మ ఆల్ ఇండియా రేడియోలో మొట్టమొదటి మహిళా న్యూస్ రీడర్‌గా ప్రసిద్ధురాలుగా పేరెన్నిక గన్నారు. ఆమె చిత్తూరు జిల్లా మదనపల్లెలో 1925, సెప్టెంబరు 12న జన్మించారు. ఎం.ఎ., బి.ఎడ్ చదివారు. ఢిల్లీ విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పట్టాను పొందారు. ఈమెకు తెలుగు, ఇంగ్లీషు, ఫ్రెంచ్, ఎస్పరాంటో, తమిళ, హిందీ భాషలలో ప్రావీణ్యం ఉంది. ఈమె ఆలిండియా రేడియో న్యూఢిల్లీలో 10 సంవత్సరాలు ఎడిటర్‌గా, న్యూస్ రీడర్‌గా విధులు నిర్వర్తించారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి

వాలంటీర్లకు ఈ కార్యక్రమంపై అవగాహన కల్పించాలి
ఆరోగ్యశ్రీలో అందించే వైద్య సేవల పట్ల ప్రజలకు తెలియజేయాలి
బిజిల్లా కలెక్టర్ ఎం.గౌతమి
జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదలకు వరం
బిగుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి





**అనంతపురం బ్యూరో సెప్టెంబర్ 15 (జన సూర్య శ్రీ) :** అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి ఆదేశించారు. శుక్రవారం గుత్తి పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయం మరియు 8 వ వార్డు సచివాలయంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రారంభోత్సవంలో గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా. వైయస్సార్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా ఉచితంగా వైద్యం పొందడం ఎలా అనే బ్రోచర్ ను జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే ఆవిష్కరించి వాలంటీర్లకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని చేపట్టేందుకోసం ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, వాలంటీర్లు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేస్తున్నామన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం కింద వాలంటీర్లు ఇంటింటికి వెళ్లాలని, ఈ కార్యక్రమంపై వాలంటీర్లకు అవగాహన మరియు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. వాలంటీర్లు అనంతరం ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు ఇంటింటికి వెళ్ళినప్పుడు ప్రతి ఒక్కరి మెడికల్ కేస్ రికార్డు నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమం కింద డా.వైఎస్సార్ ఆరోగ్యశ్రీలో అందించే వైద్య సేవల పట్ల, ఫ్యామిలీ డాక్టర్ విధానం, 104 కాల్ సెంటర్లో అందిస్తున్న సేవల పట్ల ప్రజలకు తెలియజేయాలన్నారు. వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ యాప్ ను ప్రతి ఒక్కరి సెల్ ఫోన్ లో డౌన్లోడ్ చేయించాలన్నారు. ఈ కార్యక్రమం నిర్వహణలో ఏవైనా సమస్యలు ఉంటే మున్సిపల్ కమిషనర్, మెడికల్ ఆఫీసర్ ల దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించాలన్నారు. మెడికల్ క్యాంపు నిర్వహించినప్పుడు టెస్టులు చేయడం, చికిత్స అందించడం, మందులు అందించడం జరుగుతుందని, దీర్ఘకాలిక వ్యాధులు ఉంటే సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులకు రిఫర్ చేయడం జరుగుతుందన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదలకు ఒక వరంలాంటిదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వైద్య రంగానికి పెద్దపీట వేస్తున్నారన్నారు. జగనన్న ప్రభుత్వం పార్టీలకు, కులాలకు, మతాలకు అతీతంగా మంచి చేసే కార్యక్రమాలను చేపడుతోందన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలకు ఎంతో మేలు చేసే మంచి కార్యక్రమమన్నారు. ప్రతి ఇంట్లోనూ తెలియని ఎన్నో ఆరోగ్య కేసులు ఉంటాయని, వాటిని ఈ కార్యక్రమం ద్వారా తెలుసుకొని అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ప్రభుత్వం మందులు, చికిత్స అందిస్తుందన్నారు. యుక్త వయస్సు యువకులు కూడా బీపీ, షుగర్, గుండెకు సంబంధించిన వ్యాధులతో బాధపడుతున్నారని, వాటిని తెలుసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. జగనన్న ఆరోగ్య సురక్షలో భాగంగా నిర్వహించే ఇంటింటి కార్యక్రమంలో ఆరోగ్యశ్రీ కింద చికిత్స అందించే వ్యాధులను గురించి ప్రజలకు తెలియజేయాలన్నారు. వైద్యం కోసం ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లకుండా ప్రభుత్వాసుపత్రులకు వెళ్లే విధంగా అవగాహన కల్పించాలన్నారు. ఇంతకుముందు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం కింద తాము ఇంటింటికి వెళ్ళామని, ఇప్పుడు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం కింద వాలంటీర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు ఇంటింటికి తిరిగి వ్యాధులను గుర్తించడం చేయాలన్నారు. ఇందులో గృహ సారథులను, ప్రజాప్రతినిధులను కూడా భాగస్వామ్యం చేయాలన్నారు. ఈ కార్యక్రమాన్ని జాగ్రత్తగా చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వన్నూర్ బి, వైస్ చైర్మన్ బి.వరలక్ష్మి, గుంతకల్లు ఆర్డీవో రవీంద్ర, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, జిల్లా ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, మెప్మా పీడీ విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు, తహసిల్దార్ మహబూబ్ బాషా, డాక్టర్లు దేవేంద్ర నాయక్, విష్ణు, వై. రాముడు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు జైలునుండి బయటకు రావాలి





ప్రత్యేక పూజలు, ప్రత్యేక ప్రార్థనలు చేసిన పెద్దరాసు సుబ్రమణ్యం

**బుక్కపట్నం సెప్టెంబర్ 15 (జన సూర్య శ్రీ) :** శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం బుక్కపట్నం మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడు ఆయురారోగ్యాలతో , త్వరగా కారాగారం నుంచి బయటకు రావాలని శ్రీ లక్ష్మి నారాయణ స్వామి ఆలయం, మజీద్ నందు పెద్దరాసు సుబ్రమణ్యం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు ప్రార్థనలు శుక్రవారము నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 40 సంవత్సరాల రాజకీయ జీవితంలో అవినీతి మచ్చలేని చంద్రుడని,వైకాపా ప్రభుత్వం ఏర్పడిన నాలుగున్నర ఏళ్ళ నుంచి నారా చంద్రబాబు నాయుడు ,లోకేష్ బాబులను ఏ కేసులో ఇరికిద్దామని అనేక కుట్రలు పన్నాగాలు పన్నారు. చివరకు తప్పుడు కేసులో అయిన స్కిల్ డెవలప్మెంట్ లో అవకతవకలు జరిగాయని చంద్రబాబు పై అక్రమ కేసు బనాయించారు. ఈకేసులో గత రెండు ఏళ్ళ క్రితమే హైకోర్టులో స్కిల్ డెవలప్మెంట్ కేసులో వాదోపవాదాలు ముగిశాయి,అప్పుడు లేని చంద్రబాబు నాయుడు పేరు ఇప్పుడు ఎలా పుట్టుకొచ్చిందని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మాజీ మైనార్టీ ఫైనాన్స్ కార్పరేషన్ డైరెక్టర్ అల్లబకష్, బొడపాటి నారాయణ స్వామి, పెద్దరాసు ఒబిరెడ్డి, యం కె నాగభూషన, గుర్రప్ప,అగ్రహారం వారధప్ప,చింతమాను పల్లి మాజీ యంపిటిసి లక్ష్మీపతి నాయుడు, ముతవల్లి అబ్దుల్ రవూఫ్, రఘురామ రెడ్డి,శ్రీనివాసులు, బండ మీద ఈశ్వర,అశోక్, లోచర్ల పెద్దన్న, మారాల గణేష్,రాజు,రాజేష్,తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ పిల్లలకు ప్రతిభా పురస్కారాలు .



**పుట్టపర్తి రూరల్, సెప్టెంబర్ 15, (జనసూర్య శ్రీ) :** శ్రీ సత్య సాయి జిల్లాకు చెందిన పోలీసు పిల్లల చదువులను ప్రోత్సహిస్తూ రాష్ట్ర డి.జి.పి కె.వి.రాజేంద్రనాథ్ రెడ్డి ఉత్తర్వులు మేరకు ,ప్రతిభా పురస్కరాలు (మెరిట్ స్కాలర్ షిప్పులను) జిల్లా ఎస్పీ ఎస్వీ. మాధవ్ రెడ్డి శుక్రవారం అందజేశారు.పదవ తరగతి, ఇంటర్ , ఎంటెక్, ఎంబిఎ , పీజీ లలో మంచి మార్కులు సాధించిన 45 మంది పోలీసు పిల్లలకు మొత్తం రూ. 2,67000/- ల విలువ చేసే చెక్కులను జిల్లా పోలీసు సంక్షేమ నిధి నుండీ ప్రోత్సహకాలు మరియు ప్రశంసా పత్రాలు ఎస్పీ అందజేశారు. పుట్టపర్తి జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ ఎస్వీ .మాధవ్ రెడ్డి మాట్లాడారు. పోలీసు పిల్లల ప్రతిభను గుర్తించడంతో పాటు పోలీసు కుటుంబాలను గౌరవించాలనే మెరిట్ స్కాలర్ షిప్పులు అందజేస్తున్నామనీ పోలీసు పిల్లలు చక్కగా చదివి,మంచి మార్కులు సాధించి ప్రతిభా పురస్కరాలు అందుకోవడం ప్రశంసనీమన్నారు. మున్ముందు కూడా చదువుల్లో కష్టపడి, రెట్టింపు కృషి చేయాలని, లక్ష్యం చేరే వరకు పట్టుదల, కృషి ముఖ్యం అని పిల్లలకు మంచి భవిష్యత్తు కల్పించడంలో తల్లిదండ్రులు నిరంతరం కృషి కష్టం ఉందని, పిల్లలు కూడా తల్లిదండ్రుల కష్టాన్ని దృష్టిలో పెట్టుకొని అభివృద్ధికి బాటలు వేసుకోవాలని ఎస్పీ తెలిపారు.

సమాజంలో ఇతర పిల్లలకు ఏమాత్రం తీసిపోని విధంగా పోలీసు పిల్లలు బాగా చదివి ,ఎదగాలిని నైపుణ్యాలు, పరిజ్ఞానాన్ని పెంపొందించుని ఇష్టంతో,ఏరంగంలో రాణించాలన్నా చదువులు ముఖ్యం అని తల్లిదండ్రులు ఎల్లప్పుడూ పిల్లల పట్ల బాధ్యతతో ఉండటంతో పాటు వారి భవిష్యత్తు కోసం త్యాగాలు కూడా చేస్తున్నారన్నారు. ఎంత ఉన్నత హోదాలు, స్థాయిలకు వెళ్లినా తల్లిదండ్రులను మరవకుండా వారిని సంతోషంగా చూసుకొని భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ విష్ణు, ఏ ఓ సుజాత, సూపర్డెంట్ సరస్వతి, ఎస్బిసిఐ రవీంద్రనాథ్ రెడ్డి , ఆర్ ఐ లు టైటాస్, నారాయణ, ఆర్ఎస్ఐ వెంకటేశ్వర్లు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహాక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, సుధాకర్ రెడ్డి, హరి, పోలీసు పిల్లలు, తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాల ఆకస్మిక తనిఖీ .



**పుట్టపర్తి రూరల్, సెప్టెంబర్ 15, (జనసూర్య శ్రీ) :** పుట్టపర్తి మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి వారధి ఇంగ్లీష్ మీడియం పాఠశాలను శుక్రవారం ఎంఈఓ ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు . ఈ సందర్భంగా పాఠశాల ఆవరణము, టాయిలెట్స్ భోజన వసతి తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. రికార్డులను పరిశీలిం చారు. ఫీజుల వివ రాలను నోటీసు బోర్డు నందు నమోదు చేయాలని,రికగ్నైసేడ్ కాఫీని డిస్ప్లే చేయాలని సూచించారు.

## ఎమ్మెల్యే ఆర్థర్ కు కృతజ్ఞతలు తెలిపిన దళితులు

**కొత్తపల్లి సెప్టెంబర్ 15 (జనసూర్య శ్రీ) :** నందికొట్కూరు ఎమ్మెల్యే ఆర్థర్ కు దళిత కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా దళితులు మాట్లాడుతూ మండలంలోని ముసలిమడుగు గ్రామంలో ఉన్న దళిత కాలనీలో మంచినీటి సౌకర్యం కోసం ఎమ్మెల్యే ను బోరు వేపించమని అడగడం జరిగింది. దీంతో స్పందించిన ఎమ్మెల్యే శుక్రవారం ముసలమడుగు గ్రామానికి బోర్ వాహనం పంపించి బోరు వేయడంతో దళిత కాలనీ కావాల్సిన మంచినీరు పుష్కలంగా పడిందన్నారు. దీంతో దళిత కాలనీలో మంచినీటి సమస్య తలెత్తకుండా ఉంటుందన్నారు. దళిత కాలనీవాసులు గ్రామస్తులు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కదిరి సుబ్బన్న,ఓబులేష్, వెంకటేశ్వర్లు,మరియదాసు, రమేష్, కన్నా, ప్రవీణ్,విజయ్,రాజేష్ తదిరులు పాల్గొన్నారు.

## 3వ రోజు కొనసాగుతున్న బాబుతోనేను రిలే నిరాహారదీక్ష.




**డోన్: సెప్టెంబర్:15 (జనసూర్య శ్రీ)** డోన్ పట్టణంలో నందమూరి తారక రామారావు విగ్రహము వద్ద మేము సైతం అంటూ డోన్ నియోజకవర్గ టిడిపి నాయకులు చంద్రబాబు బాబుతో నేను రిలేనిరాహారదీక్ష కార్యక్రమం మాజీ ఎంపిపి ఆర్.ఈ.రాఘవేంద్ర, ఆధ్వర్యంలో 3వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైకో జగన్ పాలన పోవాలని చంద్రబాబు పాలన రావాలని తొందర్లో ప్రజలు ఓట్ల ద్వారా సమాధానం చెప్తారు. హైదరాబాదులో ఐటీ రంగం ద్వారా శిక్షణ పొంది జాబులు చేస్తున్న వారు కూడా బాబుకి మద్దతు తెలియజేస్తున్నారు. స్కిల్ డెవలప్మెంట్ ద్వారా ఉద్యోగాలు పొంది బాగు పడిన యువతీ యువకులు చంద్రబాబు మాకు దేవుడు అని చెబుతున్నారు. టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి, అబ్జర్వర్ కమతం కాటమయ్య నిరాహారదీక్షకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్యాపిలి మండలం టిడిపి అధ్యక్షులు గండికోట రామసుబ్బయ్య,రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి వలసల రామకృష్ణ, లక్ష్మినారాయణ,సుధాకర్,కృష్ణయ్య,హరి,సుదర్శన్,తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మాపురంలో 70 మందికి ఫ్యామిలీ డాక్టర్ వైద్య సేవలు



**కొండాపురం సెప్టెంబర్ 15 ( జన సూర్య శ్రీ ) :** మండలంలోని తిమ్మాపురం గ్రామంలో శుక్రవారం ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ వైద్య శిబిరం నిర్వహించారు. తిమ్మాపురంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వై.సాంబశివరెడ్డి 70 మందికి వైద్య పరీక్షలు చేసి అవసరమైన మందులు పంపిణీ చేశారు. అక్కడికి వచ్చిన గర్భవతులకు, బాలింతలకు, పౌష్టికాహారం, కుటుంబ నియంత్రణ, గురించి ఆరోగ్య విద్యను పై అవగాహన కల్పించారు. వైద్యాధికారి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత ప్రజలకు ప్రభుత్వం వైద్య సేవలు అందించేందుకు ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని తీసుకొచ్చిందన్నారు. అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్ హెచ్ సత్యవాణి, విజయ్ కుమార్, సునీత, రాజు, రాజేష్ ,తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల స్పందన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపించాలి బిడిఆర్ఓ గాయత్రి దేవి





**అనంతపురం, కలెక్టరేట్ సెప్టెంబర్ 15 :( జన సూర్య శ్రీ) :** ఉద్యోగుల స్పందన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపించాలని డిఆర్ఓ గాయత్రి దేవి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. అనంతపురం కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో శుక్రవారం నిర్వహిoచిన ఎంప్లాయిస్ గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొని ఉద్యోగుల నుంచి డిఆర్ఓ 35 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ ఉద్యోగుల అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, ఎలాంటి పెండింగ్ ఉంచరాదని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో శ్రీధర్, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, ఫిషరీష్ డిడి శాంతి, ఆర్ఐఓ వెంకటరమణ నాయక్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముట్టడి



**మడకశిర సెప్టెంబర్ 15 (జన సూర్య శ్రీ)** పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ నందు చలో కలెక్టరేట్ పోస్టర్లను జిల్లా ఎంఆర్పిఎస్ నాయకులు అకులప్ప రాయలసీమ జిల్లా అధికార ప్రతినిధి జిల్లా అధ్యక్షుడు గంగాధర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చలో మాదిగ పుట్టపర్తి కలెక్టర్ ముట్టడికి ఈనెల 25వ తారీకు జరగబోయే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. కార్యకర్తలు ప్రతి ఒక్కరు తప్పకుండా హాజరు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టి అంజన్నప్ప, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు హనుమంతప్ప, గోవిందప్ప, నాగరాజు, డివిజన్ అధ్యక్షుడు శివప్ప, కార్యదర్శి జానకిరామ్, తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ సుధాకర్ రెడ్డి

**కొత్తపల్లి సెప్టెంబర్ 15 (జనసూర్య శ్రీ) :** కొత్తపల్లి మండల వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ గా కిచ్చన్నగారి సుధాకర్ రెడ్డి ఎన్నిక అయ్యారు. ఈమేరకు పార్టీ అధిష్టానం నుంచి శుక్రవారం ఉత్తర్వులు వెలువడ్డాయి. మండల కన్వీనర్ ఎంపికైన సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడారు. తనపై నమ్మకముంచి వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ గా ఎంపికచేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. మండలంలో పార్టీ బలోపేతానికి ప్రత్యేక కృషి చేస్తానన్నారు. కార్యకర్తలు, నాయకుల సమన్వయంతో మండలంలో పార్టీ శ్రేయస్సుకు పనిచేస్తానాన్నారు. తనకు ఈ పదవిని ఇచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి, శాపెచైర్మన్, వైఎస్సార్సీపీ యుజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు అయిన బైరెడ్డి సిద్ధార్థరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మండల కన్వీనర్గా ఎంపికైన సందర్భంగా అందరూ వారి సహకారం అందించాలని కోరారు. ఎంపికైన మండల కన్వీనర్ ను జడ్పిటిసి సోముల సుధాకర్ రెడ్డి నాగంపల్లి సొసైటీ చైర్మన్ గౌరు జనార్దన్ రెడ్డి నాయకులు అభినందనలు తెలిపారు.

## చంద్రబాబు మచ్చలేని చంద్రుడు మాజీ ఎమ్మెల్యే ఈరన్న



**మడకశిర సెప్టెంబర్ 15 (జనసూర్య శ్రీ)** పట్టణంలోని వడి శూలమ్మ దేవాలయానికి మరియు కనుమ మారమ్మ ఆలయంలో చంద్రబాబుకు ఆయురారోగ్యాలతో పాటు మనోధైర్యాన్ని కల్పించాలని శుక్రవారం మాజీ ఎమ్మెల్యే ఈరన్న, నాయకుల కలిసి 101 కొబ్బరికాయలను ప్రత్యేక పూజలు భాగంగా కొట్టారు. ఈ సందర్భంగా ఈరన్న మాట్లాడుతూ సిల్క్ డెవలప్మెంట్ కేసులో చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టు చేయడం చాలా బాధాకరంగా ఉందన్నారు చంద్రబాబు నాయుడు ఎలాంటి అవినీతి మచ్చ లేకుండా బయట పడతారని ఆశిస్తూ అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. శనివారం రాజీవ్ గాంధీ సర్కిల్ దగ్గర రిలే నిరాహార దీక్ష నిర్వహిస్తామని నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు ఆదినారాయణ, అశ్వత్వ రామప్ప, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ప్రకాష్, తాలక్ రైతు విభాగ అధ్యక్షుడు రాజగోపాల్, మాజీ మండల్ కన్వీనర్ రామాంజనేయులు, కళమరి ఎంపిటిసి నగేష్, నాయకులు కిష్టప్ప, ఈశ్వరప్ప, రమేషు, మారే గౌడు, గోపాల్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, శ్రీనివాసు, మారుతి, వెంకటేష్, అశ్వాత, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## జగన్ను మళ్ళీ సీఎం గా ఆశీర్వదించండి ఎమ్మెల్యే తిప్పేస్వామి



**మడకశిర సెప్టెంబర్ 15 (జన సూర్య శ్రీ)** మండల కేంద్రమైన గుడిబండ గ్రామంలో గడపగడప మన ప్రభుత్వ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే, టీటీడీ మెంబర్ డాక్టర్ ఎం తిప్పేస్వామి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలను అందజేస్తూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అందజేసిన సంక్షేమ పథకాల గురించి తెలియజేశారు. అలాగే వారి ఇంటి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం పేదల కు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. అందులో భాగంగానే అమ్మఒడి ,చేయూత, ఆసరా, విద్యా దీవెన, విద్యా కానుక, విద్య వసతి దీవెన దీనితోపాటు మరెన్నో పెన్షన్లు మంజూరు చేస్తుంది. మరోసారి జగన్ మోహన్ రెడ్డిని ఆశీర్వదించి సీఎం చేయాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కరుణాకర్ గౌడ్, సింగల్ విండో అధ్యక్షుడు చంద్రశేఖర్, సర్పంచులు డియల్ య0జరప, రంగస్వామి ఎంపిటిసిలు, నాయకులు కన్వీనర్లు, గృహ సర్దులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## దొన్ను దొరను పరామర్శించిన టీడీపీ నాయకులు..



**అనంతగిరి (అల్లూరి జిల్లా) సెప్టెంబర్ 15 (జన సూర్య శ్రీ):-** తెలుగుదేశం పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు. సీవేరి దొన్నుదొర గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న సంగతి తెలుసుకొని భీంపోలు పంచాయతీ కి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు తమ ఇంటి వద్దకు వెళ్లి పర్మర్శించారు. అనంతరం మనో ధైర్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్టి సెల్ రాష్ట్ర అధ్యక్షులు దొన్ను దొర మాట్లాడుతూ నా ఆరోగ్యం కొద్దిగా పర్వాలేదు మీరు ఏమి దిగులు పడవద్దు అని తెలిపారు.అనంతరం చంద్రబాబు నాయుడు రిమాండ్ నుంచి బయటికి రావాలినీ ఎలాంటి మచ్చ లేకుండా బయటకు వచ్చి తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు ధైర్యం నింపాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాదల సింహాద్రి, కన్నయ్య, జానకి, సింహాచలం, జన్ని సింహాద్రిదొర ,మాదల వెంకట్. టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెదేపా కార్యకర్తలు అధైర్య పడకండి



**మడకశిర సెప్టెంబర్ 15 (జన సూర్య శ్రీ)** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు జైలు నుంచి ఎలాంటి అవినీతి మచ్చ లేకుండా విడుదల కావాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాజీ ఎమ్మెల్సీ గుండుమల్లె తిప్పేస్వామి ఆదేశాల మేరకు మండల కన్వీనర్ మద్దన కుంటప్ప నేతృత్వంలో తుముల మారెమ్మ దేవాలయం ప్రత్యేక పూజలు నిర్వహించి 201 టెంకాయ కొట్టారు. మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మద్దనకుంటప్ప, జిల్లా వీర శైవ లింగాయత్ అధ్యక్షుడు దుర్గేష్, జిల్లా తెదేపా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ్ మాట్లాడుతూ సైకో జగన్ రాజకీయ కక్ష సాధింపు చర్యగా భాగంగా చంద్రబాబుపై అవినీతి మచ్చ వెయ్యాలని దురుద్దేశంతో ఇలాంటి అక్రమ కేసు బనాయించారనీ ఆవేశం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్, వైస్ ఎంపీపీ రాజేంద్ర, ఎక్స్ ఎంపిటిసి కృష్ణప్ప, భోజన్న, పురుషోత్తం, నాయకులు నారాయణప్ప, జనార్ధన్, చిత్ర శేఖర్, రామాంజనేయులు, రవి, శ్రీకాంత్, ఉమేష్, తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి శ్రేణులు ఆటుపోట్లకు సంసిద్ధంగా ఉండాలి.

### మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి



**పుట్టపర్తి రూరల్, సెప్టెంబర్ 15, (జనసూర్య శ్రీ) :** తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలుఏలాంటిఆటుపోట్లు ఎదురైనా సంసిద్ధంగా ఉండాలని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి తెలుగు తమ్ముళ్లకు పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు నిరసిస్తూ ఆ పార్టీ పిలుపుమేరకు జరుగుతున్న రిలే నిరాహార దీక్ష పుట్టపర్తిలో మూడవ రోజు కొనసాగింది. శుక్రవారం పుట్టపర్తి ఆర్డీవో కార్యాలయం ఎదుట నియోజకవర్గం లో బుక్కపట్నం మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలచే రిలే నిరాహార దీక్ష జరిగింది .ఈ దీక్షకు బుక్క పట్నం మండలం నుంచి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు .జగన్మోహన్ రెడ్డి అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల తెలుగుదేశం పార్టీ వచ్చే ఎన్నికల్లో విజయకేతనం ఎగురవేసి ప్రభుత్వాన్ని స్థాపిస్తుందన్నారు. చంద్రబాబు నాయుడును అరెస్టు చేయించి వైసీపీ ప్రభుత్వం చారిత్రాత్మక తప్పిదం చేసిందని తెలిపారు. చదువుకున్న యువత, ఉద్యోగాలు చేస్తున్నవారు, చంద్రబాబు నాయుడు అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. స్కిల్ డెవలప్మెంట్ ద్వారా నేడు వేలాదిమంది యువతీ యువకులు ఉద్యోగాలు సంపాదించి పలు రాష్ట్రాల్లో జీవిస్తున్నారని , చంద్రబాబు నాయుడు అరెస్టును వారు తీవ్రంగా ఖండిస్తున్నారన్నారు. నిరాహార దీక్ష లో ముస్లిం మైనార్టీ నాయకులు ప్రార్థన చేశారు. ఈ సందర్భంగా సయ్యద్ బాషా , ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.. ఈ సందర్భంగా పుట్టపర్తి న్యాయవాదులు పలువురు దీక్షకు మద్దతు ప్రకటించారు. .ఈ సందర్భంగా జూనియర్ న్యాయవాది యదుభూషణ్ చంద్రబాబు అరెస్ట్ అక్రమం అన్నారు బుక్కపట్నం మండల కన్వీనర్ మలి రెడ్డి, మాజీ ఎంపీపీ బాలు ,మాజీ జెడ్పిటిసి అప్ప స్వామి, నాయకులు సుబ్బారెడ్డి, కిష్టప్ప, గొర్ల కృష్ణ, కురబ రవి, నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ భాష, కలీం ,శాదిక్ షామీర్ ,మాజీ సర్పంచ్ యశోద, పుట్టపర్తి సి. పి ఐ నాయకులు అంజీ, గౌస్, పుట్టపర్తి నాయకులు, రామాంజనేయులు గూడూరు ఓబులేషు జయప్రకాష్,, సుబ్రహ్మణ్యం, పుల్లప్ప , న్యాయవాదులు యదుభూషణ, ,శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డా,, ఎస్. బి. బాలరాజు మూడవ వర్థంతి.

### మహిళ సాధికారతకు చేయూతనిద్దాం.
### నేచర్ సంస్థ సీఈఓ ఎస్ బి వికాస్ బాలరాజు.



**అనంతగిరి (అల్లూరి జిల్లా) సెప్టెంబర్ 15 (జన సూర్య శ్రీ):-** మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేయాలని నేచర్ సంస్థ సి ఈ ఒ వికాస్ బాలరాజు అన్నారు. శుక్రవారం స్థానిక అరకు ట్రైబల్ ఫౌండేషన్ కార్యాలయంలో నేచర్ సంస్థ వ్యవస్థాపకులు స్వర్గీయ డాక్టర్ ఎస్.బి బాలరాజు మూడవ వర్థంతి ఘనంగా జరిపారు.ఈ సందర్భంగా వికాస్ బాలరాజు మాట్లాడుతూ ఆదివాసి గిరిజనుల కోసం తాము అందించిన సేవలు ఎనలేనివని గుర్తు చేసుకున్నారు. స్వర్గీయ బాలరాజు మన మధ్యలో లేకపోయినా ప్రతి ఆదివాసి గుండెల్లో స్థానం సంపాదించుకున్నారని కొనియాడారు. తండ్రి చేసిన సేవలను గుర్తు చేస్తూ మహిళలు ఆర్థికాభివద్ధి చెందాలని ఆకాక్షించారు.అర్హత మేరకు చిరువ్యాపారాలు నెలకొల్పేందుకు మహిళల ఆర్థిక అభివద్ధితో జీవన ప్రమాణాలు పెరగడంతో పాటు విలువలు పెంపొందించు కోవచ్చని అన్నారు. అనంతగిరి మండలం లో కొండిబ, టోకూరు, వాలాసి, శివలింగపురం, పెద్దబిడ్డ, బోర్రా, ఎగువశోభ, పంచాయితీల గ్రామాల డ్వాక్రా మహిళలకు వారి ఆర్థిక పురోగతి పెంపొందించుటకు ఒక్కొక్క సభ్యురాలికి 5000 నుంచి 20000 వరకు ఆర్థిక స్వావలంబన కొరకు రుణ సదుపాయం కల్పిస్తున్నామన్నారు. అనంతగిరి మండలం తదుపరి అరకువ్యాలీ, డుంబ్రిగూడ మండలాలకు కూడా సేవలు విస్తృత పరచటానికి ప్రయత్నిస్తున్నామని తెలియజేశారు. ఈ అవకాశాన్ని రుణం తీసుకున్న సభ్యులు సద్వినియోగం చేసుకొని వారి కుటుంబ అభివృద్ధికి తోడ్పాటు అందించి జీవన ప్రమాణాలు మెరుగుపరుచుకోవాలని సూచించారు. స్వర్గీయ బాలరాజు జ్ఞాపకార్థంగా నేచర్ సీఈవో వికాస్ బాలరాజు చేతుల మీదుగా హాజరైన సభ్యులకు రగ్గులు పంపిణీ చేశారు కార్యక్రమంలో మూడు మండలాల మండల ప్రోగ్రాం మేనేజర్, ఎంసీలు, కమ్యూనిటీ మొబైలైజర్ లు,మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక రవాణా పట్టించుకోని అధికారులు

### అడ్డుకున్న జనసైనికులు, ప్రజలు



**తనకల్లు సెప్టెంబర్ 15( జన సూర్య శ్రీ ) :** అక్రమ ఇసుకాసురులు పట్టపగలు యదేచ్ఛగా అక్రమంగా ఇసుక తరలింపులు చేపడుతున్నారు. బరితెగించి ఇసుక అక్రమ తరలింపులు చేపడుతున్న సంబంధిత అధికారులు చలనం లేదు. ఇసుకకు డిమాండ్ పెరగడం, ఇసుక కొరత ఏర్పడడం, ఇసుకాసురులు పాలిట వరంగా మారింది. వేళా పాలా లేదు. అక్రమార్జనకు అలవాటు పడిన ఇసకాసురులు పట్టపగలు ఇసుక తరలింపులు చేపడుతున్న పట్టించుకునే నాథుడే కరువయ్యారు. ట్రాక్టర్కు రిజిస్ట్రేషన్ , నంబర్ ప్లేట్ ,ప్రభుత్వ అధికారుల నుండి అనుమతులు ఉండవు. అధికార గణం పట్టించుకోదు. అక్రమార్జన అక్రమార్కులు అడ్డ అదుపు లేకుండా అక్రమఇసుక తరలింపులు చేపట్టే క్రమంలో ఎదురొచ్చే వాహనాలు, ప్రజలను కూడా ప్రమాదానికి గురిచేసిన నంబర్ ప్లేట్ లేని ట్రాక్టర్లు గుర్తించడం కూడా కష్టతరమే అవుతుంది. ఇసుక తరలింపులు చేపట్టే ట్రాక్టర్ల డ్రైవర్లు అతివేగంతో ట్రాక్టర్ను నడుపుతున్నారు. ఇసుక గాలికి వాహనదారులు కళ్ళలోకి పడి పలు రోడ్డు ప్రమాదాలకు కారణమవుతోంది. ప్రకృతి వనరులను కొల్లగొట్టడమే కాకుండా ప్రజల ప్రాణాలను కూడా ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంది. అధికారులు పట్టించుకోని నేపథ్యంలో ప్రజలు, జనసైనికులు అడ్డుకొని ట్రాక్టర్ యజమానిని నిలదీసిన వైనం మండలంలో చోటుచేసుకుంది.మండల పరిదిలోని గేమేనాయక్ తండా పంచాయతీ నాయునిచెరువు పల్లి గ్రామంలో గుర్తుతెలియని వ్యక్తులు అక్రమంగా ఇసుక తరలిస్తూంటే నాయుని చెరువు పల్లి గ్రామస్థులు జనసైనికులు అడ్డుకున్నారు. పట్టపగలు యదేచ్ఛగా అనుమతి లేదు ,ట్రాక్టర్ కి నంబర్ ప్లేట్ లేకుండా చలాణ కట్టకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ యజమానిని నిలదీశారు. ప్రమాదాలకు కారణం అయితే ప్రజలకు దిక్కెవరో .. అంటూ జన సైనికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అడ్డ అదుపు లేకుండా అక్రమార్జనకు అలవాటు పడి సహజ వనరులను కొల్లగొట్టడతున్నావ్ అధికారులు భయం లేదు. దండించే నాథుడు లేడు, పట్టించుకునే నాథుడు లేక ఇష్టానుసారంగా ఇసుక అక్రమ రవాణా సాగుతోందని సంబంధించిన అధికారులు మొద్దు నిద్ర వదిలి కళ్ళు తెరిచి స్పందించి తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు.

## బొర్రా లో పోషకాహార మహోత్సవాలు.




**అనంతగిరి (అల్లూరి జిల్లా) సెప్టెంబర్ 15 (జన సూర్య శ్రీ):-** అనంతగిరి మండలంలో గల బొర్రా సచివాలయం పరిధిలో శుక్రవారం నాడు ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి ఐసిడిఎస్ అధికారులు పోషకాహర మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించి అవగాహన సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం ఐసిడిఎస్ పిఓ శాంతి కుమారి మాట్లాడుతూ ప్రకృతి సిద్ధంగా పండించే చిరుధాన్యాల పోషకాహరం సంపూర్ణ ఆరోగ్యమని, వర్షాకాలపు సీజన్ వ్యాధుల పట్ల గర్భిణీలు, బాలింతలు, తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. మరగబెట్టిన మంచినీళ్లు తాగాలని, వండిన వెంటనే వేడివేడి ఆహార పదార్థాలను తీసుకోవాలని అన్నారు.వారితో అంగన్వాడి సూపర్వైజర్ సత్యవతి, వివిధ అంగన్వాడి సెంటర్ల టీచర్లు, గర్భిణీలు బాలింతలు మాన్సీ ప్రాజెక్ట్ మండలకోఆర్డినేట్ రాజ్ కుమార్, క్లస్టర్ కో ఆర్డినేట్ కవిత, మాన్సీ మిత్ర అనిత మహిళా పోలీస్ నీలవేణి, తదితరులు పాల్గొన్నారు.

## మూడు రోజులుగా రిలే నిరాహార దీక్ష



**మడకశిర సెప్టెంబర్ 15 (జనసూర్య శ్రీ)** తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పై అక్రమ అరెస్టును నిరసనగా మడకశిర నియోజకవర్గంలో పట్టణంలోని ఎన్టీఆర్ అన్న క్యాంటీన్ దగ్గర మూడు రోజులుగా రిలే నిరాహార దీక్ష కొనసాగుతోంది. అందులో భాగంగా మాజీ ఎమ్మెల్సీ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబును కడిగిన ముత్యం లాగా రిమైండ్ నుంచి బయటకు వస్తారని ఆశ భావం వ్యక్తం చేశారు. తెలుగు తమ్ముళ్లు ఎలాంటి ఆధర్యం పడొద్దని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మడకశిర నియోజకవర్గ పరిశీలకులు పులివెందుల పార్టీ సాతి రెడ్డి మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు అపార అనుభవస్తుల రాజకీయంలో అలాంటి వ్యక్తి పైన కుళ్లు కుత్రాంతరాలు కక్ష రాజకీయాలు చేయడం ఎంతవరకు సమంజసం అని ఆరా తీశారు.

ఇందులో భాగంగానే రొల్ల మండలం కేంద్రంలో ఏర్పాటు చేసిన నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మడకశిర నియోజకవర్గం పరిశీలకులు పులివెందల పార్థసారథి రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలు ఎలాంటి అధైర్యం పడాల్సిన అవసరం లేదని నింపారు మచ్చలేని వ్యక్తిగా బయటికి వస్తారని కార్యకర్తలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, రాష్ట్ర టిఎన్టియుసి కార్యదర్శి గురుమూర్తి, మండల కన్వీనర్ దాసిరెడ్డి, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు భక్తార్ ,పట్టణ అధ్యక్షుడు మనోహర్, మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, కళ్ళు మరి సర్పంచ్ నాగరాజు, తాళక్ యూత్ అధ్యక్షుడు బాలకృష్ణ, నాయకులు డాక్టర్ కృష్ణమూర్తి, ఆర్డబ్ల్యూఎస్ మల్లికార్జున, మాజీ ఎంపీపీలు, మాజీ జడ్పిటిసిలు, మాజి సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, అనుబంధ సంఘ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మెస్ రాజు నిరసన, అరెస్ట్



**అనంతపురం కలెక్టరేట్ సెప్టెంబర్ 15 ( జన సూర్య శ్రీ) :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా రాష్ట్ర టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎమ్మెస్ రాజు ఆధ్వర్యంలో నగరంలోని జిల్లా పరిషత్ సమీపాన ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. వర్షం సైతం లెక్కచేయకుండా నిరసన చేపట్టారు. పోలీసులు ఎమ్మెస్ రాజుని అరెస్టు చేసి రెండో పట్టణ పోలీస్ స్టేషన్కు తరలించారు.

# సచివాలయ వ్యవస్థ దేశంలో సరికొత్త విప్లవానికి నాంది

**అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ధ్యేయం**
**ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి.**

**బుక్కరాయసముద్రం సెప్టెంబర్ 15 (జన సూర్య (శ్రీ) :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మానస పుత్రిక పిలవబడుతున్న సచివాలయ వ్యవస్థ దేశంలోనే గ్రామాల్లోని ప్రజల సమస్యల పరిష్కారం కొరకు సరికొత్త విప్లవానికి నాంది పలికినట్లు అయిందని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అన్నారు. శుక్రవారం నార్పల మండలం నాయనపల్లి గ్రామంలో నూతన గ్రామ సచివాలయం, డా. వైయస్సార్ విలేజ్ క్లినిక్, రైతు భరోసా కేంద్రం, నడిమిదొడ్డి గ్రామంలో డా. వైయస్సార్ విలేజ్ క్లినిక్, రైతు భరోసా కేంద్రం, చామలూరు, బొందలవాడ గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాలను ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నవరత్నాలలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలుపరిచిన సంక్షేమ పథకాలు కులమత రాజకీయ పార్టీలకు అవినీతి రహితంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరి సంక్షేమ పథకాల లబ్ధి అందించిన ఘనత ఆయనకి దక్కిందన్నారు. సచివాలయ వ్యవస్థతో ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల ఇంటి ముంగిటికే అందుతు న్నాయన్నారు. రైతుల సంక్షేమం కోసమే రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి, రైతు బాగుంటే రాష్ట్రం బాగుంటుందనే దృఢ సంకల్పంతో వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు ముఖ్యమంత్రి తీసుకొచ్చారన్నారు. గ్రామాల్లోనే డా. వైయస్సార్ విలేజ్ క్లినిక్ ద్వారా ఉచితంగా పరీక్షలు, మందులు ఇవ్వటంతో పాటు, ప్రతి ఇంటిని జల్లెడ పట్టి ప్రజల ఆరోగ్య సమస్యలను తెలుసుకొని పరిష్కరించడం కోసం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు. ప్రజలకు అందిస్తున్న సుపరిపాలనను చూసి 2024 లో మళ్ళీ అధికారంలోకి వైఎస్సార్సీపీ వస్తుందనే భయంతో టీడీపీ ఆరోపణలు చేస్తూ ప్రజలను మభ్యపెడుతోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించిన నల్లపాటి తిరుపతి నాయుడు.

**పామిడి సెప్టెంబర్ 15 (జన సూర్య (శ్రీ ):-** పామిడి పట్టణంలోని షాదిఖానా లో శుక్రవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా కంటి. వైద్య శిబిరం నిర్వహించారు. శంకర కంటి ఆసుపత్రి (బెంగళూరు) కంటి వైద్యనిపుణురాలు డా.మనీష 126 మందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. అందులో 65 మందిని కంటి ఆపరేషనకు ఎంపిక చేశారు. కంటి వైద్య నిపుణురాలు డా.మనీష,ప్రభుత్వ ఆయుష్ సీనియర్ వైద్యాధికారి మరియు లయన్స క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు డా.నల్లపాటి తిరుపతి నాయుడు, క్లబ్ అధ్యక్షురాలు డా.శాంతి ప్రియ, జిల్లా చైర్పర్సన్ డా.మురళి కృష్ణ కంటి సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కంటి సంబంధ వ్యాధులు గురించి తెలియజేశారు. బ్యాక్టీరియా, వైరస్, ఫంగస్, సూక్ష్మ క్రిములు నుంచి కళ్ళను రక్షించుకోమన్నారు. మానవ జీవిత గమ్యానికి కంటి చూపే మార్గాన్ని చూపిస్తుందని అందువల్ల కళ్ళ పట్ల నిర్లక్ష్యం చేయకుండా ప్రతి ఒక్కరు కంటి పరీక్ష చేయించుకోమని తెలిపారు. కళ్ళు మన శరీరంలో చాలా సున్నితమైన అవయవాలు అని వాటిని సంరక్షించు కోవాలి అని తెలిపారు. కళ్ళు దేవుని యొక్క అత్యంత విలువైన బహుమతి అన్నారు. ఈ అందమైన ప్రపంచాన్ని చూపించే అవయవాలు కళ్ళు అన్నారు. కంటి చూపు బాగుండటం ద్వారానే ఎవరి పనులు వారీ చేసుకోగలరని తేలిపారు. బెంగళూరు శంకర కంటి ఆసుపత్రి కంటి వైద్య నిపుణులు కంటి చూపు మందగించిన వారిని పరీక్షించి 61 మందిని కంటి ఆపరేషనకు తీసుకోని వెళ్ళారు. కంటి వైద్య శిబిరానికి వచ్చిన ప్రతి ఒక్కరికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ఉచిత కంటి మెగా వైద్య శిబిరం నందు క్లబ్ అధ్యక్షురాలు డా.శాంతి ప్రియ, ఉపాధ్యక్షుడు వి. సే జయ రాంరావు, కోశాధికారి రఘువీర్, జిల్లా చైర్పర్సన్ డా.మురళికృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరి రోషన్ జమీర్,డైరెక్టర్స్ వి. సుహన్ కుమర్, కిరణ్, కవి నారాయణ మూర్తి, వీక్ష్మముని, రాజు,శంకర కంటి ఆసుపత్రి బెంగళూరు ఆర్గనైజర్ శివ,శంకర అసుపత్రి సిబ్బంది, లక్ష్మి ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# భారతీయ విద్యార్థిని మృతి
# పూర్తిస్థాయి విచారణకు బైడెన్ సర్కారు హామీ

**వాషింగ్టన్ :** అమెరికాలో పోలీస్ పెట్రోలింగ్ వాహనం ఢకొని భారతీయ విద్యార్థి మరణించిన ఘటనపై సర్వత్రా ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఈ ప్రమాదంపై చులకనగా మాట్లాడిన పోలీసు అధికారిపై కఠిన చర్యలు తీసుకోవాలని భారత ఎంబసీ అమెరికా ప్రభుత్వాన్ని కోరింది. అమెరికాలోని సియాటిల్‌లో జనవరి 23న పోలీస్ పెట్రోలింగ్ వాహనం మితిమీరిన వేగంతో పాటు, రాంగ్ రూట్‌లో వచ్చి ఢ కొనడంతో తెలుగు విద్యార్థిని జాహ్నవి కందుల మృతి చెందారు. ఈ ప్రమాదం గురించి ఒక పోలీసు అధికారి చులనకగా మాట్లాడినప్పుడు అతని బాడీ కెమెరాలో నమోదైన వీడియో తాజాగా వెలుగులోకి వచ్చింది. ఆ పోలీసు అధికారి నవ్వుతూ 'లేదు, ఓ రెగ్యులర్ పర్సన్. యా, జస్ట్ 1100 డాలర్ల చెక్ రాయండి' అని వ్యాఖ్యానించాడు. ఈ ప్రమాదంపైనా, పోలీసు అధికారిపైనా సాధారణ ప్రజలతోపాటు అమెరికా చట్ట సభ్యులు కూడా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అమెరికాలోని భారత రాయబారి తరంజిత్‌సింగ్ కూడా ఈ ప్రమాద అంశాన్ని వాషింగ్టన్‌లో అత్యున్నత స్థాయిలో లేవనెత్తారు. దీంతో జాహ్నవి కందుల మృతిపై త్వరితగతిన విచారణ పూర్తి చేస్తామని, బాధ్యులైన పోలీసు అధికారుల్ని న్యాయస్థానం ముందు నిలబెడతామని అమెరికా ప్రభుత్వం భారత్‌కు హామీ ఇచ్చింది. జనవరి 23న ప్రమాద సమయంలో పోలీసు వాహన వేగం గంటకు 119 కి.మీలుగా ఉందని, మితిమీరిన వేగంతో ఢకొనడంతో ఆమె దాదాపు 100 అడుగుల దూరం ఎగిరిపడినట్లు అమెరికాకు చెందిన ఒక వార్తాసంస్థ సోమవారం తెలిపింది. ఓ డ్రగ్స్ కేసు దర్యాప్తునకు బయల్దేరిన పోలీసు అధికారి కెవిన్ డేవ్ ప్రమాద సమయంలో గంటకు 119 కి.మీల వేగంతో ప్రయాణించినట్లు సియాటిల్ పోలీసు విభాగం ఒక నివేదికలో తెలిపింది. పెట్రోలింగ్ వాహనం మూడింతల వేగంతో ప్రయాణిస్తుండ టంతో ఆమెకు ప్రమాదాన్ని గుర్తించే, తప్పించుకునే సమయం కూడా లభించలేదని పోలీసులను ఉటంకిస్తూ మరో వార్తాసంస్థ తెలిపింది. తీవ్ర గాయాలపాలైన ఆమెను హార్బర్‌వ్యూ మెడికల్ సెంటర్‌కు తరలించగా.. అప్పటికే మరణించారు. నార్త్‌ఈస్ట్రన్ యూనివర్సిటీ సియాటిల్ క్యాంపస్ లో చదువుతోన్న, కర్నూలు జిల్లా ఆదోనికి చెందిన కందుల జాహ్నవి(23).. ఈ డిసెంబర్‌లో మాస్టర్స్ పట్టా పొందా ల్సింది. జనవరి 23న కళాశాల నుంచి ఇంటికి వచ్చే క్రమంలో రోడ్డు దాటుతుండగా పోలీసు వాహనం ఢకొని ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై సియాటిల్ నగరా నికి చెందిన ఓ పోలీసు అధికారి చులకనగా మాట్లాడారు. కెవిన్ డేవ్ తప్పు చేసి ఉండవచ్చునని, అయితే దీనిపై నేర విచారణ అవసరం లేదని చులకనగా మాట్లాడారు.



## మూడొంతుల మందిని సాగనంపుతా!

వాషింగ్టన్: తాను అధ్యక్షుడినైతే అమెరికా ప్రభుత్వంలోని ముప్పావు వంతు ఉద్యోగులను ఇంటికి పంపిస్తానని అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ తరపున అభ్యర్థిత్వం కోసం పోటీపడుతున్న వివేక్ రామస్వామి సంచలన ప్రకటన చేశారు. భారతీయ మూలాలున్న వివేక్.. అమెరికన్ వార్తా వెబ్‌సైట్ యాక్సియస్‌కు ఇచ్చిన ప్రత్యేక ముఖాముఖిలో పలు విషయాలను కుండబద్దలు కొట్టినట్లు చెప్పారు. ' రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిత్వం సాధించి అధ్యక్ష ఎన్నికల్లో గెలిచి అమెరికా అధ్యక్ష పీఠంపై కూర్చుంటే వెంటనే నా పని మొదలుపెడతా. దేశవ్యాప్తంగా విధుల్లో ఉన్న ప్రభుత్వ సిబ్బందిలో 75 శాతం మందిని ఉద్యోగాల నుంచి తీసేస్తా. ఇన్ని లక్షల మంది సిబ్బంది అమెరికా సర్కార్‌కు పెనుభారం. ఇక ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్(ఎఫ్‌బీఐ) వంటి ప్రధాన దర్యాప్తు సంస్థలను మూసేస్తా. విద్య, ఆల్కాహాల్, పొగాకు, ఆయుధాలు, పేలుడు పదార్థాలు, అణు నియంత్రణ కమిషన్, అంతర్గత ఆదాయ సేవలు, వాణిజ్య శాఖల ప్రక్షాళనకు కృషిచేస్తా. అధ్యక్షుడిగా తొలి ఏడాది పూర్తయ్యేలోపు సగం మంది ప్రభుత్వ ఉద్యోగులను ఇంటికి సాగనంపుతా. మిగతా సగం మందిలో 30 శాతం మందితో వచ్చే ఐదేళ్లలో పదవీ విరమణ చేయిస్తా. ఇందులో అనుమానమేమీ లేదు. పిచ్చిపని అస్సలుకాదు' అని 38 ఏళ్ల వివేక్ అన్నారు. ప్రస్తుతం అమెరికాలో 22.5 లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారు. వీరిలో 75 శాతం మందిని అంటే దాదాపు 16 లక్షల మందిని వచ్చే నాలుగేళ్లలో ఉద్యోగాల నుంచి తీసేస్తానని వివేక్ లెక్కచెప్పారు. ఇన్ని లక్షల మందిని తీసేస్తే ప్రభుత్వంపై వేతన భారం భారీగా తగ్గుతుందని ఆయన అభిప్రాయం.

## చీరకట్టు, స్మార్ట్ వాచ్‌తో మమతా బెనర్జీ జాగింగ్..

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ విదేశీ పర్యటనలో ఉన్నారు. రాష్ట్రానికి విదేశీ పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో 12 రోజుల పర్యటనలో భాగంగా దుబాయ్, స్పెయిన్‌కు వెళ్లారు. ప్రస్తుతం స్పెయిన్‌లోని మాడ్రిడ్‌లో? పర్యటిస్తున్నారు. తాజాగా అక్కడ ఆమె జాగింగ్ చేస్తూ కనిపించారు. చీర కట్టులో.. స్మార్ట్ వాచ్ ధరించి, రబ్బరు చెప్పులు వేసుకుని మరీ.. మాడ్రిడ్ పార్క్‌లో మమతా బెనర్జీ జాగింగ్ చేశారు. దీదీతో పాటు ఆ దేశానికి వెళ్లిన బృందం కూడా జాగింగ్ చేశారు. దీనికి సంబంధించిన వీడియోను ఆమె తన ఇన్‌స్టాలో పోస్టు చేశారు. 'మార్నింగ్ రిఫ్రెష్. ఉదయమే జాగింగ్ చేస్తే రోజుకు కావాల్సిన శక్తి వస్తుంది. అందరూ ఫిట్‌గా, ఆరోగ్యంగా ఉండండి' అంటూ ఆమె ఆ పోస్టుకు కామెంట్ కూడా చేశారు. కాగా సాధారణంగా ప్రతి రోజూ ట్రెడ్‌మిల్‌పై జాగ్ చేస్తుంటారు. గతంలోనూ అందరూ ఆరోగ్యంగా ఉండాలంటూ.. వివిధ సందర్భాల్లో చెప్పుకొస్తూ ఉంటారు. ఓసారి ఆమె డార్జిలింగ్ కొండల్లో 10 కిలోమీటర్లు జాగింగ్ చేసి ప్రకృతి పరిరక్షణ, ఆరోగ్యంపై అవగాహన కల్పించిన విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా.. 12 రోజుల పాటు దుబాయ్, స్పెయిన్ పర్యటనకు వెళ్లిన దీదీ ప్రముఖ స్పానిష్ ఫుట్‌బాల్ లీగ్ అయిన లా లిగా అధ్యక్షుడితో చర్చలు జరపనున్నట్లు సమాచారం. లా లిగా ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్రజాదరణ పొందిన ప్రొఫెషనల్ స్పోర్ట్స్ లీగ్‌లో ఒకటి.

## చంద్రబాబు అరెస్టుకు నిరసనగా.....



**లేపాక్షి లో టిడిపి నాయకులు రిలే నిరాహార దీక్షలు.**

**లేపాక్షి ,సెప్టెంబర్ 15, (జన సూర్య (శ్రీ):-** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా మండల కేంద్రమైన లేపాక్షిలో కన్వీనర్ జయప్ప ఆధ్వర్యంలో సామూహిక నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా తెలుగుదేశం నాయకులు అంబికా లక్ష్మీనారాయణ, నాగరాజు ,డి ఈ రమేష్ తదితరులు మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి తెలుగుదేశం పార్టీ తోనే సాధ్యమన్నారు. విభజిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు చేసిన సేవలు అనంతమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఏ విధంగానైనా సాధారణ ఎన్నికల్లో గెలవాలని ప్రతిపక్ష పార్టీలను భయాందోళనలకు గురి చేస్తున్నారన్నారు. అందులో భాగంగానే తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ను అక్రమంగా అరెస్టు చేయడం జరిగిందన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆగడాలకు చంద్రబాబు అరెస్ట్ నిలువుట ద్దమన్నారు .వైకాపా అరాచకాలు రాష్ట్రవ్యాప్తంగా గ్రామ గ్రామాన పరాకాష్టకు చేరాయన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ సత్తా ఏమిటో చూపిస్తామని టిడిపి నాయకులు పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో కొల్ల కుంట అంజినప్ప, రామాంజి నమ్మ, మారుతి ప్రసాద్, నాగలింగారెడ్డి, ఆనంద్ కుమార్, కిరికెర రాము, బయన్నపల్లి రవి, చంద్రశేఖర్ గౌడ్ లతోపాటు అధిక సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## లేపాక్షి చిత్రకళ అపూర్వం.



**పి వి కే కె ఇంజనీరింగ్ విద్యార్థులు ఆలయ సందర్శన .**

**లేపాక్షి ,సెప్టెంబర్ 15, (జన సూర్య (శ్రీ):-** శిల్పకళా రామంగా పేరొందిన లేపాక్షి వీరభద్రాలయం లోని చిత్రకళ అపూర్వమని పలువురు పేర్కొన్నారు. అనంతపురం పీవీకేకే ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు శుక్రవారం లేపాక్షి వీరభద్రాలయాన్ని సందర్శించారు .ఈ సందర్భంగా విరుపన్న, రఘు విద్యార్థులు, అధ్యాపకులకు లేపాక్షి ఆలయ చరిత్ర వివరించారు .లేపాక్షి ఆలయంలోని శాసనాలు, చవతి వినాయకుడు, ఏడు పడగల నాగేంద్రుడు, అసంపూర్తి కళ్యాణమండపం, లతా మంటపం లోని లేపాక్షి డిజైన్లు, నాట్యమంటపంలోని శిల్పాలు, తైల వర్ణ చిత్రాలు, వేలాడే స్తంభం విశిష్టతలను వివరించారు. అనంతరం దుర్గాదేవి వీరభద్ర స్వాములను పూజించారు .ప్రపంచ ప్రసిద్ధిగాంచిన నంది విగ్రహాన్ని చూసి ఆశ్చర్యపోయారు వారి వెంట అధ్యాపకులు, వెంకటరమణ, చెన్నకేశవులు, తదితరులు ఉన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం విజయవంతం చేయండి

**కొత్తపల్లి సెప్టెంబర్ 15 (జన సూర్య (శ్రీ) :** కొత్తపల్లి మండలంలోని అన్ని గ్రామాలలో ఈనెల 30 నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఈకార్యక్రమాన్ని అందరు కలిసి విజయవంతం చేయాలని ఎంపీడీఓ మేరి, తహసిల్దార్ చంద్రశేఖర్ నాయక్ అధికారులను కోరారు శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో వైద్యాధికారులు, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 30 నుంచి అక్టోబర్ నెల 12 వరకు గ్రామాలలో ఇంటింటికి వెళ్లి జగనన్న సురక్ష కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సంబధిత వైద్యాధికారులు. ప్రత్యేక వైద్యాధికారులచే ప్రజలకు వైద్యపరీక్షలు చేసి చికిత్స చేయిస్తామన్నారు. ఈ క్యాంపులపై గ్రామాలలో గ్రామవలంటీర్లు సంబధిత కుటుంబాలవద్దకు వెళ్లి సర్వేనిర్వహిస్తున్నారన్నారు. మండలంలోని ఎంపీపీ, వైస్ ఎంపిపి, జడ్పిటిసి, సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు హజరు కావాలని చెప్పారు. ప్రజలు ఈ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఈ ఓ ఆర్ డి శ్రీనివాసులు నాయుడు వైద్యాధికారులు వినోద్ కుమార్, సౌజన్య, విజయేంద్ర వర్మ, ఎంఈఓ శ్రీరాములు, డీప్యూటీ తహసీల్దార్ పెద్దన్న పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## బండారు వేధింపులకు తాళలేక మహిళ ఆత్మహత్య

**బుక్కరాయసముద్రం సెప్టెంబర్ 15 (జన సూర్య (శ్రీ )** తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త బండారు శ్రావణి తండ్రి బండారు రవికుమార్ వేధింపులు తాళలేక రాజమ్మ అనే మహిళ తన ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిందని సెల్ఫీ వీడియో వైరల్ అవుతుంది. ఈ విషాదకరమైన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది .భూ సమస్య కారణంగా బండారు రవికుమార్ పెట్టిన వేధింపులు తాళలేక మండల పరిధిలోని సిద్ధరాపురం గ్రామానికి చెందిన రాజమ్మ ఆత్మహత్యకు పాల్పడింది. బాధిత కుటుంబీకులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఆటో,ద్విచక్రం వాహనాలు"డీ "



**ద్విచక్ర వాహన దారుడితలకు గాయాలు**

**మడకశిర సెప్టెంబర్ 15 (జన సూర్య (శ్రీ )** మండల పరిధిలోని బుల్ల సముద్ర గ్రామ సమీపంలో ఆటోని ద్విచక్ర వాహనం ఢీకొంది ఈ రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహనదారునికి తలకు గాయమై కావడంతో మడకశిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

# మాల్దీవుల్లో సోనాల్ చౌహాన్ షికారు



సెలబ్రిటీలు ఎక్కువగా ఎంపిక చేసుకునే ప్రపంచ ప్రఖ్యాత టూరిజం స్పాట్ ఏదైనా ఉందా..? అంటే ఒక్క క్షణం కూడా ఆలోచించకుండా చెప్పే పేరు మాల్దీవులు భూతల స్వర్గాన్ని తలపించే ఈ అందమైన పర్యాటక ప్రదేశంలో సందడి చేసే అందాల భామలకు కొదవేమి లేదనే చెప్పాలి. ఎప్పుడూ ఎవరో ఒక బ్యూటీ మాల్దీవుల్లోని రిసార్ట్స్‌లో, సముద్ర తీరాల్లో చక్కర్లు కొడుతూ కనువిందు చేస్తుంటుంది. తాజాగా ఈ జాబితాలో ఢిల్లీ భామ సోనాల్ చౌహాన్ చేరిపోయింది. రీసెంట్‌గా మాల్దీవులు వెకేషన్ ప్లాన్ చేసుకుంది సోనాల్ చౌహాన్. బ్లాక్ స్విమ్ వేర్‌లో గ్రీన్ టోపీ పెట్టుకొని హొయలు పోతూ.. అందాలు ఆరబోస్తున్న స్టిల్స్ నెటిజన్లకు కునుకులేకుండా చేస్తున్నాయి. పొట్టి డ్రెస్సుల్లో చిల్ అవుట్ అవుతూ.. ఆసనాలు వేస్తున్న స్టిల్స్ ఇప్పుడు నెట్టింట ట్రెండింగ్ అవుతున్నాయి. రెయిన్ బో సినిమాతో తెలుగులో మెరిసింది సోనాల్ చౌహాన్. బాలకృష్ణ నటించిన లెజెండ్‌తో హీరోయిన్‌గా మంచి గుర్తింపు తెచ్చుకుంది. గతేడాది అక్కినేని నాగార్జునతో కలిసి ది ఘోస్ట్‌లో మెరువగా.. బాక్సాఫీస్ వద్ద ఊహించని ఫ్లాప్ టాక్ మూటగట్టుకుంది. ఈ ఏడాది ఆదిపురుష్‌లో మెరిసింది.



# ఎట్టకేలకు నాగచైతన్య ధూత వెబ్ సిరీస్‌కు మోక్షం

చందూ ముండేటితో చేయబోయే సినిమా కోసం నాగ చైతన్య కాస్త ఎక్కువే కష్టపడుతున్నాడు. ప్రత్యేకించి జాలర్లుతో మాట్లాడటం, బోట్ శిక్షణ వంటివి తీసుకుంటున్నాడు. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈ సినిమా త్వరలోనే షూటింగ్ ప్రారంభించనుంది. ఇక ఇదిలా ఉంటే నాగచైతన్య ధూత అనే ఓ వెబ్ సిరీస్ చేస్తున్నాడు. కొన్ని నెలల కిందటే దీనిపై అఫీషియల్ ప్రకటన కూడా వచ్చింది. అయితే కొంత కాలంగా ఈ వెబ్ సిరీస్ గురించి ఎలాంటి అప్‌డేట్ లేదు. అసలీ ప్రాజెక్ట్ ఉందా అనే సందేహం కూడా చాలా మంది సినీ లవర్స్‌లో ఉంది. విక్రమ్ కే కుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ వెబ్ సిరీస్ హార్రర్ జానర్‌లో తెరకెక్కుతుంది. తాజాగా ఈ వెబ్ సిరీస్‌కు సంబంధించిన ఓ క్రేజీ అప్‌డేట్ నెట్టింట తెగ వైరల్ అవుతుంది. ఎట్టకేలకు ధూత వెబ్ సిరీస్‌కు మోక్షం కలిగింది. అక్టోబర్‌లో ఈ సిరీస్ స్ట్రీమింగ్ కానున్నట్లు ఇన్‌సైడ్. ఇప్పటికే పోస్ట్ ప్రొడక్షన్ పనులన్నీ పూర్తయిపోయాయట. ఇక దీనిపై ప్రైమ్ సంస్థ రానున్న రెండు, మూడు రోజుల్లో అధికారిక ప్రకటన ఇవ్వబోతున్నట్లు సమాచారం. సూపర్ నాచ్యురల్ పవర్స్ నేపథ్యంలో ఈ వెబ్‌సిరీస్ తెరకెక్కింది. నార్త్ స్టార్ ఎంటర్టైనమెంట్స్ బ్యానర్‌తో కలిసి అమెజాన్ ఒరిజినల్స్ ఈ వెబ్‌సిరీస్‌ను నిర్మింది. ఇందులో మలయాళ భామ పార్వతి, ప్రియాభవాని శంకర్, ప్రచి దేశాయ్, తరుణ్ భాస్కర్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు.

# టాలీవుడ్ ఎంట్రీకి రెడీ అంటోన్న రింకురాజ్‌గురు



2016లో మరాఠీలో వచ్చి బాక్సాఫీస్ వద్ద టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీ మారిన సినిమా సైరట్ 16 ఏండ్ల వయస్సులోనే లీడ్ హీరోయిన్‌గా మూవీ లవర్స్‌ను ఇంప్రెస్ కోట్లాదిమంది ఫాలోయింగ్‌ను సంపాదించుకుంది రింకు రాజ్‌గురు ఈ సినిమాతో ఎంట్రీలోనే నేషనల్ అవార్డులు అందుకుంది. ఆ తర్వాత కన్నడ, హిందీ భాషల్లో సినిమాలు చేసింది. ఈ భామ టాలీవుడ్‌లో కూడా తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు రెడీ అవుతోందన్న వార్త ఇప్పుడు ఇండస్ట్రీ సర్కిల్‌లో హల్ చల్ చేస్తోంది. రింకు రాజ్‌గురు తాజా టాక్ ప్రకారం హొంబ్యానర్‌లో రాకేశ్ వర్రే నటిస్తోన్న సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇవ్వబోతుందట. ఇందులో రింకు రాజ్‌గురును హీరోయిన్‌గా ఫైనల్ చేశారని టాక్ నడుస్తోంది. విశ్వక్‌సేన్‌తో వెళ్లిపోమాకే సినిమా తెరకెక్కించిన యాకుబ్ అలీ ఈ సినిమాను డైరెక్ట్ చేస్తున్నాడు. రానున్న రోజుల్లో రింకు రాజ్‌గురు తెలుగు సినిమాపై ఏదైనా అధికారిక ప్రకటన వస్తుందేమో చూడాలి మరి. సైరట్‌లో వచ్చే జింగాట్ సాంగ్ ఏ రేంజ్‌లో ఫేమస్ అయ్యిందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఈ పాట యూట్యూబ్‌లో రికార్డు స్థాయిలో 400 మిలియన్లకుపైగా వ్యూస్‌తో మ్యూజిక్ లవర్స్‌ను ఇంప్రెస్ చేస్తోంది.

# అవన్నీ అవాస్తవాలే..



జవాన్ చిత్రంతో మరో భారీ హిట్‌ను తన ఖాతాలో వేసుకున్నారు బాలీవుడ్ బాద్‌షా షారుఖ్‌ఖాన్ అట్లీ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం 7వ తేదీన ప్రేక్షకుల ముందుకు వచ్చి బ్లాక్‌బస్టర్ హిట్ అందుకుంది. విడుదలైన వారం రోజుల్లోనే వరల్డ్ వైడ్‌గా రూ.650 కోట్లకుపైనే కొల్లగొట్టింది. ఈ చిత్రంలో షారుఖ్‌కు జోడీగా నయనతార నటించింది. బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణె గెస్ట్ అప్పియరెన్స్ ఇచ్చింది. అయితే ఈ చిత్రంలో దీపిక రెమ్యూనరేషన్ ఇప్పుడు హాట్ టాపిక్ అయ్యింది. అతిథి పాత్రకోసమే దీపిక ఏకంగా రూ.30కోట్లు తీసుకుందంటూ బీటౌన్ మీడియాలో వరుస కథనాలు వస్తున్నాయి. ఈ వార్తలపై తాజాగా నటి స్పందించింది. ఆ వార్తల్లో ఎలాంటి నిజం లేదని స్పష్టం చేసింది. అవన్నీ రూమర్సే అంటూ కొట్టి పారేసింది.

ఇటీవలే వచ్చిన పలు చిత్రాల్లో తాను అతిథి పాత్రలు చేసినట్లు దీపిక చెప్పింది. 'జవాన్'తోపాటు రణ్‌వీర్‌సింగ్ '83', 'సర్కస్' వంటి చిత్రాల్లో అతిథి పాత్రల్లో కనిపించినట్లు తెలిపింది. ఆయా చిత్రాల కథలు నచ్చడంతో నటించేందుకు ఒప్పుకున్నట్లు చెప్పింది. జవాన్ చిత్ర కథ కూడా తనకెంతో నచ్చిందని తెలిపింది. అంతేకాకుండా.. షారుఖ్‌తో తనకు ప్రత్యేకమైన అనుబంధం ఉందని.. తామిద్దరం మంచి ఫ్రెండ్స్ అని చెప్పుకొచ్చింది. జవాన్‌లో తన పారితోషకం గురించి వస్తున్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని స్పష్టం చేసింది. ఆ పాత్రకు తాను ఒక్క రూపాయి కూడా తీసుకోలేదని స్పష్టం చేసింది. మీడియాలో వస్తున్న వార్తలన్నీ రూమర్సే అంటూ కొట్టిపారేసింది. ప్రస్తుతం దీపిక కామెంట్స్ వైరల్ అవుతున్నాయి.

Printer,Publisher and owned by: OGETI BHASKARA, printed at M/S Bhaskara publications,Bhairava nagar,anantapuramu, Andhra Pradesh,Published from Dno 5/134, 7th cross, Bhairava nagar,anantapuramu,515001. State editor:ogeti BhaskaraCell :9440520683Email.bhaskar.ogeti@gmail.com R.N.I.no-APTEL16159